


# విజయభాను




విశాఖపట్నం, గురువారం 05-03-2020 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 153 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# సుప్రీం సంచలన తీర్పు

## క్రిప్టోకరెన్సీలకు గ్రీన్‌సిగ్నల్



హైదరాబాద్: సుప్రీంకోర్టు బుధవారం కీలక తీర్పును వెలువరించింది. క్రిప్టోకరెన్సీలకు అత్యున్నత న్యాయ స్థానం పచ్చజెండా ఊపింది. క్రిప్టోకరెన్సీలతో లావా దేవీలు చేయరాదు అని భారతీయ బ్యాంకులకు ఆర్బీఐ ఇచ్చిన ఆదేశాలను సుప్రీంకోర్టు కొట్టిపారేసింది.

వర్చువల్ కరెన్సీ లేదా క్రిప్టోకరెన్సీగా పేరుగాంచిన బిట్‌కాయిన్ లావాదేవీలను నిలిపివేయాలంటూ 2018 ఏప్రిల్‌లో ఆర్బీఐ ఆదేశాలు జారీ చేసింది. అయితే ఆ సర్క్యూలర్‌ను సవాల్ చేస్తూ ఇంటర్నెట్ మొబైల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సుప్రీంను ఆశ్రయించింది.

రోహిటన్ నారీమన్, రవీంద్ర భట్, సుబ్రమణియన్‌లతో కూడిన ధర్మాసనం ఆ సర్క్యూలర్‌ను కొట్టి వేస్తూ తీర్పును ఇచ్చింది. ట్రేడింగ్‌లో క్రిప్టోలను ఆర్బీఐ నిషేధించడాన్ని కోర్టు తప్పుపట్టింది.

వాస్తవానికి క్రిప్టో ట్రేడింగ్‌ను ఆర్బీఐ ఆపలేదు. కేవలం బ్యాంకులకు మాత్రం గతంలో ఆర్బీఐ తన ఆదేశాలను జారీ చేసింది.

## జీఎస్ఎల్‌వీ ఎఫ్-10 ప్రయోగం వాయిదా



శ్రీహరికోట : సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ (షార్) రెండో ప్రయోగ వేదిక నుంచి గురువారం సాయంత్రం 5.43 గంటలకు నింగిలోకి ఎగరాల్సిన జీఎస్ఎల్‌వీ ఎఫ్-10ను వాయిదా వేస్తున్నట్లు ఇస్రో అధికారులు ప్రకటించారు. సాంకేతిక కారణాలతో ప్రయోగాన్ని వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.ఇప్పటికే ప్రారంభించిన కౌంట్‌డౌన్ ప్రక్రియను నిలిపివేశామన్నారు. కాగా ప్రయోగాన్ని నిర్వహించే తేదీని త్వరలోనే ప్రకటిస్తామని వెల్లడించారు. ఈ మేరకు ఇస్రో అధికారులు ట్విటర్‌లో ఈ విషయాన్ని ద ృవీకరించారు. జియోస్టేషనరీ ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్‌ను భారత్ ప్రయోగించడం ఇదే తొలిసారి. తరువాయి 2లో..

### ఇళ్ల స్థలాలకు

# 43,101 ఎకరాల సేకరణ

- ముగిసిన ఏపీ కేబినెట్ భేటీ
- కీలక నిర్ణయాలకు ఆమోదం
- వైఎస్సార్ జగనన్న కాలనీగా నామకరణం
- రామాయపట్నం పోర్టు, మచిలీపట్నం, భావనపాడు పోర్టుల నిర్మాణ బాధ్యత రాష్ట్రానిదే
- ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి



అమరావతి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఏపీ కేబినెట్ సమావేశం ముగిసింది. బుధవారం సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చలు జరిపారు. ఎన్‌పీఆర్‌లోని కొన్ని అంశాలపై మంత్రివర్గం చర్చించింది. భోగాపురం ఎయిర్‌పోర్ట్, రామా యపట్నం పోర్టు నిర్మాణాలపై సమావేశంలో చర్చించారు. దీంతో పాటు ఉగాదికి సుమారు 26 లక్షల ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీపై సన్నద్ధత, ఓడరేవుల నిర్మాణం, బడ్జెట్, ఆర్థిక విధివిధానాలు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చలు జరిపారు.

ఈ సందర్భంగా మంత్రివర్గ భేటీ వివరాలను రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పేర్ని నాని మీడియాకు వెల్లడించారు.



మార్చి 25వ తేదీన ఉగాది పండుగ రోజు రాష్ట్ర వ్యాప్తంగా 26 లక్షల మంది పేదలకు ఇళ్ల స్థలా లు పంపిణీ చేసే కార్యక్రమానికి రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. 43,101 ఎకరాల భూమిని ఇళ్ల స్థలాల రూపంలో పంపిణీ చేసేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. ఇంటి పట్టాను గతంలో మాదిరి కేవలం వారసత్వంగా అనుభవించేందుకు మాత్రమే కాకుండా ఒక నిర్దేశిత ప్రార్మెట్‌లో ప్రభుత్వమే రిజిస్ట్రేషన్ చేసి లబ్ధిదారులకు అందజేస్తున్నాం. ఇంటి స్థలం పొందిన లబ్ధిదారులు ఐదేళ్ల పాటు ఇళ్లు కట్టుకునేందుకు, లేదా వ్యక్తిగత అవసరాలకు బ్యాంకులో తనఖా పెట్టుకునే హక్కు కల్పిస్తూ.. ఐదేళ్ల తరువాత దాన్ని విక్రయించేందుకు హక్కు కల్పిస్తున్నాం. ఈ ప్రక్రియను సులభతరం చేసేం దుకు రాష్ట్రంలో ఉన్న అందరూ తహశీల్దార్లను జాబ్ రిజిస్ట్రర్ హెూదా ఇస్తున్నాం.

ఇందులో 26,976 ఎకరాల ప్రభుత్వ భూమి, 16,164 ఎకరాల ప్రైవేట్ భూములు కొనుగోలు చేసి ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు ప్రణాళిక రూపొందించాం.

యుద్ధ తరువాయి 2లో..

## ఉగాదికి 25 లక్షల మందికి ఇళ్ల పట్టాలు

### దేవాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్‌రావు



విజయవాడ : ఉగాది నాడు ఇళ్లు లేని 25 లక్షల మందికి ఇళ్ల పట్టాలు ఇవ్వనున్నామని దేవాదాయ శాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్‌రావు తెలిపారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి సొంత ఇల్లు ఉండేలా చర్యలు చేపడుతున్నామని, విజయవాడ నగరంలో 50 వేల మంది ఇళ్లు లేనివారిని గుర్తించామని చెప్పారు. బుధవారం విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 26వ డివి తరువాయి 2లో..

### రివర్స్ టెండర్లు అంటూ

# రాష్ట్ర అభివృద్ధిని రివర్స్ చేశారు

**22 ఎంపీలు, 151 అసెంబ్లి స్థానాలు కైవశం చేసుకున్నా ప్రత్యేక హోదా తీసుకు రాలేకపోయారు**

**మీడియా సమావేశంలో జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్**



వార్త 3వ పేజీలో..

## గోవింద ద్వాదశి

*కరిష్యత్స్యవతారం*
*స్వం శంకరో నీలలోహితః*
*భౌత స్మార్త ప్రతిష్టార్థం*
*భక్తానాం హిత కామ్యయా!!*

గోవింద ద్వాదశికి గల ప్రాముఖ్యమును గూర్చి అభిభాషణం చేస్తున్న శారదాపీఠాధిపతి శ్రీచరణులు



వార్త 8వ పేజీలో..







### కరోనా వైరస్‌ను ఎదుర్కొనేందుకు

# సర్వం సన్నద్ధం

- వివిధ ఆసుపత్రుల్లో 110 ఐసోలేటెడ్ బెడ్స్
- విమాన, నౌకాశ్రయాలలో క్షుణ్ణంగా పరిశీలన
- మాస్కులు, బాడీ కవర్లు సిద్ధం
- పోస్టర్లు, టీవీలలో స్వచ్ఛంద ప్రకటనలు
- వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరు వి.వినయ్ చంద్

విశాఖపట్నం: జిల్లాలో కరోనా వైరస్‌ను ఎదుర్కొనేందుకు వైద్య ఆరోగ్య శాఖతో పాటు జిల్లా యంత్రాంగం సర్వసన్నద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టరు వి వినయ్ చంద్ తెలిపారు. బుధవారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి నీలం సహాని అమరావతి నుండి జిల్లా కలెక్టర్లతో కరోనా వైరస్‌పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. విశాఖపట్నం నుండి కలెక్టరు వినయ్ చంద్ మాట్లాడుతూ నగరంలో వివిధ ఆసుపత్రుల్లో 110 ఐసోలేటెడ్ బెడ్స్ సిద్ధం చేశామని తెలిపారు. జిల్లాలోని కొన్ని ఆస్పత్రుల్లో కూడా ఏర్పాటు చేసి ఈ సంఖ్య 120 నుండి 170 వరకు పెంచుతామన్నారు. విదేశాలనుండి నగరానికి వచ్చిన 7,337 మంది ప్రయాణీకులను విమానాశ్రయంలో 6,634 నౌకాశ్రయాలలో 703 మందిని పరీక్ష చేసి వారిలో 101 మందిని పరిశీలనలో ఉంచామని, ఇప్పటి వరకు ఎవరికీ పాజిటివ్ నిర్ధారణ కాలేదు అన్నారు. జిల్లాలో 95 మాస్కులు తరువాయి 2లో..



# స్వయంభూ విఘ్నేశ్వరాలయంలో భక్తులకు అన్నదానం



స్వయంభూ విఘ్నేశ్వరస్వామి ఆలయంలో అన్నదానం చేస్తున్న దృశ్యం

చోడవరం : మరో కాణిపాకంగా విరాజిల్లు తున్న చోడవరం స్వయంభూ విఘ్నేశ్వరస్వామి ఆలయంలో వారం, వారం అన్నదానం కార్య క్రమంలో భాగంగా బుధవారం అన్నదానం నిర్వహించారు. కార్యసిద్ధి విఘ్నేశ్వరస్వామి వారికి పంచామృతాభిషేకాలు నిర్వహించి అనంతరం విభూధి, పూలతో అలంకరించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం నిర్వహిం చారు. ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతిరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్య క్రమంలో దేవా దాయశాఖ కార్య నిర్వహణా ధికారి యస్.వి.వి. సత్యనారాయణ మూర్తి, అర్చకులు కొడమంచిలి వెంకటరావు,సంఘ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటుతాం

మాజీ ఎమ్మెల్యే పీలా




అనకాపల్లి : రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అత్యధిక స్థానా లను కైవసం చేసుకుంటుందని మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇంచార్జ్ పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. మండలంలో బుధవారం సిహెచ్ఎన్ అగ్రహంలో ప్రజా చైతన్య యాత్రలో భాగంగా గ్రామంలో పర్యటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ లను రాజకీయంగా అనగదొక్కేందుకే వైస్సార్సీపీ ప్రభుత్వం రిజర్వేషన్ల కుట్ర చేస్తుందని ఆరోపించారు. వైకాపా ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులను కోరారు. 9నెలలోనే పరిపాలనలో విఫలం చెందిందని, ఇదే టీడీపీ విజయానికి నాంది అని అన్నారు.

వీధి దీపాలు వెలగక గ్రామాలు అంధకారంలో వున్నా, వైకాపా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొణతాల శ్రీనివాసరావు,కోట్ని బాలాజీ, మాజీ సర్పంచ ముమ్మిడి పైడి రాజు, దాడి పెంటరావు, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ మద్దాల వెంకటేష్, సరగడం ఆది, ఇయితా రాంబాబు తదితరులు పాల్గొ న్నారు.

# పుణ్యస్నానాలు సందర్భంగా ఆర్డీవో బీచ్ పరిశీలన



భీమునిపట్నం : ఈనెల 6న పుణ్య స్నానాలు సందర్భంగా ఆర్డీవో పెంతల కిషోర్ బీచ్ ను పరిశీలించారు.

ఆరోజు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండాలనీ చెప్పారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పుణ్య స్నానాలు చేయడానికి దూరప్రాంతాల నుంచి అనేకమంది వస్తారనీ వారికి ఇబ్బందులు కలుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు కు చెప్పినట్లు అన్నారు.

# 30 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలి




మధురవాడ : మహా విశాఖ 5 వ వార్డ్ పరిధిలో గల పీహెచ్ సి ను 30 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చెయ్యాలని సిపిఎం మధుర వాడ జోన్ కమిటీ డిమాండ్ చేసింది. బుధవారం మధురవాడ పీహెచ్ వద్ద సిపిఎం మధురవాడ జోన్ కమిటీ ఆధ్వర్యంలో ప్లకార్డులు ప్రదర్శించి పెద్దఎత్తున ధర్నా నిర్వహించింది. ఈ ధర్నా లో సిపిఎం జోన్ కార్యదర్శి డి అప్పలరాజు మాట్లాడుతూ మధురవాడ లో 14 గ్రామాలు వున్నప్పుడు ఏర్పాటు చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను ఇప్పటికి అభివృద్ధికి నోచుకోలేదని పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకొని తక్షణమే అత్యవసర విభాగంతో పాటు 30 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చెయ్యాలని డిమాండ్ చేసారు. రాజకుమార్ మాట్లాడుతూ ప్రైవేటు ఆసుపత్రి లో వైద్యం చేయిచుకోలేక, మరోపక్క నగరంలో వున్నా కె జి హెచ్ కు వెళ్లలేక ఇక్కడ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు కాబట్టి కనీసం 30 పడకల ఆసుపత్రి నిర్మాణం చెయ్యాలని కోరారు.

అలాగే ఆసుపత్రి లో కాలిగా వున్నా పోస్టులను వెంటనే భర్తీ చేయాలనీ పిల్లల వైద్య నిపుణలు జనరల్ సర్జరీ అన్ని సమయంలో అందుబాటులో ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి కొండమ్మ, ఏ గురుమూర్తి రెడ్డి, అన్ పైడితల్లి, పి రాము, అన్ ప్రసాద్, బి ఆన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# విశ్వహిందూ పరిషత్ వారి ఆధ్వర్యంలో పునరాగమనం పేరుతో కార్యక్రమం



కొయ్యూరు : మండలంలో శరభన్నపాలెం గ్రామంలో విశ్వ హిందూ పరిషత్ వారి ఆధ్వర్యంలో పునరాగమనం అనే పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించారు. బలరేవెలు, రేవెల్లు నిమ్మగడ్డ, సోలబు, ఆర్ కంటరం, బకులురు, చింతలపూడి, రామనపల్లి, గ్రామాలకు చెందిన 60 మంది క్రిస్టియన్లు , హిందూమతంలో చేరారని విశ్వ హిందు పరిషత్ జాతీయ సహ కార్యదర్శి శ్రీ రామానంద స్వామీజీ, పాకలపాటి గురుదేవులు ఒక ప్రకటనలో తెలిపారు. శరభన్నపాలెం గ్రామంలో సమావేశం నిర్వహించారు. గ్రామస్తులతో మాట్లాడుతూ విశ్వహిందూ పరిషత్ గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమానికి సుమారు 200 మంది హాజరయ్యారు అన్నారు. ఈ కార్యక్రమంలో గొడ్డెట్ చెళ్ళయమ్మ, దారకొండ నారాయణమూర్తి, పనస రామకృష్ణ, గానం రమాదేవి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్డీఓ కార్యాలయంలో అధికారులతో విస్త్రతస్థాయి సమావేశం

భీమునిపట్నం : జిల్లా కలెక్టర్ ఆదేశాలు ప్రకారం స్థానిక ఎమ్డీఓ కార్యాలయంలో గురువారం విశాఖ ఆర్డీవో పెంతల కిషోర్ ఆధ్వర్యంలో "న ృసింహ ద్వాదశి గోవింద ద్వాదశి" పుణ్య దినము సాగర సంగమ స్నానము మరియు శ్రీ.న ృసింహ దర్శనము భక్తుల సౌకర్యార్ధము ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రెవిన్యూ, ఆరోగ్య,వైద్య, అగ్నిమాపక శాఖ, పోలీస్ శాఖ,రవాణా శాఖ, పురపాలక శాఖ అధికారులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సముద్రం లో స్నానాలు ఆచరించేవారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉండాలనీ తెలిపారు. మహిళలు దుస్తులు మార్చుకోవడానికి గుడారాలు ఉండాలనీ చెప్పారు. అంతేకాకుండా ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశాలు సూచించారు.

# నాదెండ్ల మనోహర్ దృష్టికి నియోజకవర్గ సమస్యలు

## జనసేన నియోజకవర్గ నాయకులు సూర్యచంద్ర




నర్సీపట్నం: జనసేన రాష్ట్ర వ్యవహారాల కమిటీ అధ్యక్షులు నాదెండ్ల మనోహర్ దృష్టికి నర్సీపట్నం నియోజకవర్గ సమస్యలను తెలియజేసినట్లు నర్సీపట్నం నియోజకవర్గ నాయకులు రాజాన వీరసూర్యచంద్ర తెలిపారు. విశాఖపట్నంలో జరిగిన జనసేన సమావేశానికి హాజరైన తాను హాజరై నర్సీపట్నం నియోజకవర్గంలో పలు సమస్యలను మనోహర్ దృష్టికి తీసుకువెళ్లామన్నారు. నర్సీపట్నం నియోజకవర్గంలో ప్రధానంగా ఏరియా ఆసుపత్రిలో వైద్యులు సకాలంలో అందుబాటులో ఉండటం లేదన్నారు. హాస్పటల్‌కు తగినంత మంది వైద్యులు లేరన్నారు. ఇటీవల ఒక గిరిజన బాలుడు మరణించారన్నారు. అంతేకాకుండా మాకవరపాలెంలో ఉన్న అన్‌రాక్ పరిశ్రమ ప్రారంభం జరగకపోవడం ఆ పరిశ్రమకు భూములు ఇచ్చినటువంటి వారు ఉపాధి లేక జీవనం అగమ్యగోచరంగా ఉండటం, పరిశ్రమ ప్రారంభం అయితే స్థానిక యువకులకు ఉపాధి దొరుకుతుందన్నారు. నాతవరం మండలంలో తాండవ భూనిర్వాసితుల సమస్య ఇప్పటికీ అలానే కొనసాగడం నర్సీపట్నం మున్సిపాలిటీలో ప్రశాంతినగర్‌లో చిన్న వర్షం పడితే నీరు నిల్వ ఉండటం సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం, ఇందిరా కూరగాయల మార్కెట్ ఇప్పటికీ మండల పరిషత్‌లో కొనసాగడం, పింఛన్‌దారులు అగచాట్లు, ఒఎన్‌జిసి గ్యాస్ పైప్ లైన్ పక్కన నదీ పరివాహక ప్రాంతాల్లో ఇళ్ల స్థలాల సమస్య, అమ్మఒడి, రైతు భరోసా విద్యాదీవెన, వసతి దీవెన, ఇళ్ల స్థలాలకు ఎంపిక కానీ పేదల సమస్య, రేషన్ కార్డు అనర్హుల సమస్య, నర్సీపట్నం ప్రాంతంలో రైతులు పంటలను సర్వనాశనం చేస్తున్న కోతుల బెడద గ్రామాల్లో పట్టణంలో పందుల స్వైర్య విహారం, కాంట్రాక్టర్లకు ఇప్పటికీ పాత బకాయిలు ఇవ్వకపోవడం, గత ప్రభుత్వంలో గృహాలు నిర్మించుకున్న వారికి ఇప్పటికే బిల్లులు క్లియర్ చేయకపోవడం, సబ్సిడి రుణాలు నిలుపుదల, తూర్పు కాపులకు కొద్ది మందికే ఇచ్చి చాలా మందికి ఇప్పటికీ బిసిడి ధృవపత్రాలు ఇవ్వకపోవడం ఇలాంటి సమస్యలు నాదెండ్ల మనోహర్ దృష్టికి తీసుకువచ్చామన్నారు. అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళతానని హామీ ఇచ్చారన్నారు. అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బలమైన అభ్యర్థులను బిజెపి సమన్వయంతో స్థానిక నాయకులతో సమాలోచన చేసి అభ్యర్థులను ఎంపిక చేయాలని సూచించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం రూరల్ నాయకులు చక్రవర్తి, లోవకుమార్ పాల్గొన్నారు.

# మున్సిపాలిటి ఆశీల పాట 9,31,300 లక్షలు

యానాం : కేంద్రపాలిత ప్రాంతమైన యానాం నియోజకవర్గం లోని మున్సిపాలిటీ వారు నిర్వహించే ఆశీల వేలం పాట 9 లక్షల 31 300 రూపాయలకు గుండా బత్తుల ప్రసాద్ కైవసం చేసుకున్నారు స్థానిక మున్సిపాలిటీలో కమిషనర్ గౌరీ సరోజ ఎ ఇ మేడిశెట్టి రామలింగేశ్వరరావు(రాము), జెఇ మనోహర్, సుబ్బలక్ష్మి తదితరుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆశీల వేలం పాటకు ప్రకాష్ రావు నాగేశ్వరావు ప్రసాద్ పాల్గొనగా గత ఏడాది నిర్వహించిన వేలంపాటలో 8 లక్షల 45 వేల 250 రూపాయలకు జరగగా ఈ ఏడాది 10 శాతం పెంచి 9 లక్షల 30 వేలకు పాటను నిర్వహించగా పది శాతం తగ్గించాలని పాట దారులు కొంత సేపు విన్నవించారు తప్పనిసరి పరిస్థితుల్లో ఏడాది కాలపరిమితి గాను 9,31,300లకు గుండా బత్తుల ప్రసాద్ కైవసం చేసుకున్నారు.

## కొనసాగుతున్న ఎన్ఆర్‌హెచ్ ఎమ్ సిబ్బంది

# విధులు బహిష్కరణ ఇబ్బందులు పడుతున్న రోగులు

యానాం : యానాం ప్రభుత్వ అనుపత్రిలో విదులు నిర్వహిస్తున్న ఎన్ ఆర్ హెచ్ ఎమ్ సిబ్బంది అందోళన ఉధృతం చేశారు . మూడోరోజు ఆసుపత్రిలోని విధులు బహిష్కరించి స్థానిక పరిపాలనాధి కారి కార్యాలయం ఎదురుగా మూడోరోజు ఆందోళన చేశారు. దీంతో ఆసుపత్రిలోని పలు వార్డులలోను, ల్యాబ్ లో రోగులు ఇబ్బందులకు గురి అయ్యారు . ప్రదానం గా బుధవారం ఉదయం గర్భిణీ స్త్రీలకు పరిక్షలు జరగపోవడంతో ఇబ్బందులు ఎదురుకున్నారు రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న ఆందోళనలో భాగంగా యానాంలో నిర్వహించారు . తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళనలో మొత్తం 26 మంది సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమంలో ఖాన్ రామకృష్ణ శర్మ , రామయ్య, వీరభద్ర రావు, శ్రీనివాస్, మంగతయారు . మానస్ , మేరిమాత లు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## ఇళ్ల స్థలాలకు 43,101 ఎకరాల స్థల సేకరణ

లేఅవుట్లు ఏర్పాటు చేసి , గ్రావెల్ రోడ్లు వేసి స్థలాలు ఇవ్వబోతున్నాం. ఈ కాలనీలను 'వైఎస్సార్ జగనన్న కాలనీ'లుగా నామకరణం చేయబోతున్నాం. ఎన్‌పీఆర్ ప్రక్రియను నిలిపివేస్తున్నాం. గడిచిన మూడు మాసాల పైబడి దేశంలో ఉన్న అనేక కోట్ల మంది మైనారిటీ వర్గాల్లో నేషనల్ పాపులేషన్ రిజిస్టర్‌పై భయాందోళనలో ఉన్నారు. మన రాష్ట్రంలో కూడా మైనారిటీ వర్గాలు భయాందోళనలో ఉన్నారు. ప్రతి పదేళ్లకు ఒకసారి జరిగే జనాభా లెక్కలను ఆసరా చేసుకొని మమ్మల్ని డిటేషన్ క్యాంపులో పెడతారనే ఆందోళనలో చాలా మంది ఉన్నారు. వారి ఆందోళనను ప్రభుత్వం అర్థం చేసుకొని వారికెలాంటి భయాందోళన లేకుండా వారిలో భరోసా కల్పించేందుకు వైయస్ జగన్ ప్రభుత్వం 2010లో జనాభా లెక్కల ప్రక్రియలో ఏ ప్రశ్నావళి అయితే కేంద్ర ప్రభుత్వం ఇచ్చిందో ఆ ప్రక్రియకే పరిమితమవుతాం. ఎన్‌పీఆర్ ప్రశ్నల నమూనాలో కూడా మార్పు చేయాలని మంత్రి మండలి తీర్మానం చేసింది. ఎన్‌పీఆర్ ప్రక్రియను కూడా నిలిపివేయాలని తీర్మానం చేశాం. కేంద్రాన్ని కూడా అడుగుతూ నిలిపివేస్తున్నాం.

రామాయపట్నం పోర్టు, మచిలీపట్నం, భావనపాడు పోర్టులను రాష్ట్ర ప్రభుత్వమే స్వయంగా నిర్మించాలని నిర్ణయం తీసుకున్నది అందరికి తెలిసిందే. దానిలో భాగంగా రామాయపట్నం పోర్టుకు కావాల్సిన ఏర్పాట్లు చేయడంలో, దాని అడ్డంకులు తొలగించడంలో భాగంగా క ృష్ణపట్నం పోర్టుకు ఉన్న విస్తృత నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం తెలిపాం. పీపీపీ విధానంలో భోగాపురం పోర్టు నిర్మాణం కోసం టెండర్ల పక్రియలో అత్యధిక బిడ్ దాఖలు చేసిన జీఎంఆర్ కంపెనీకి గతంలో ఇచ్చిన టెండర్ కండిషన్లలోనే వారికి ఇస్తామన్న 2,703 ఎకరాల్లో 2,200 ఎకరాలకు కుదిస్తూ మిగతా 500 ఎకరాలను రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో ఉంచుకునేలా మార్పు చేశాం.

### రైతన్నకు సమస్య లేకుండా చేస్తాం

రాబోయే తొలకరిని ద ృష్టిలో పెట్టుకొని రైతుకు కావాల్సిన విత్తనాలను సేకరించి రైతు అవసరాల కోసం అందుబాటులో ఉంచేందుకు ఏపీ స్టేట్ సీడ్ కార్పొరేషన్‌కు రూ.500 కోట్ల నిధులు బ్యాంకుల నుంచి తెచ్చుకునేందుకు ఆమోదం తెలిపాం. విజయవాడ థర్మల్ పవర్ స్టేషన్‌లో పురోగతిలో ఉన్న 800 మెగా వాట్ల విద్యుత్ కేంద్రం, అలాగే క ృష్ణపట్నం థర్మల్ ప్లాంట్‌ను పూర్తి చేసేందుకు ఏపీ జెన్‌కో రూ.1000 కోట్లు రుణం తీసుకునేందుకు కేబినెట్లో ఆమోదం తెలిపాం. ప్రభుత్వం నుంచి వీటిని బ్యాంకు గ్యారెంటీ ఇస్తున్నాం.

అమరావతి ప్రాంతంలో జరిగిన ఇన్‌సైడర్ ట్రేడింగ్, భూ ఆక్రమణలపై ఇప్పటికే కేబినెట్ సబ్ కమిటీ ఇచ్చిన రిపోర్ట్‌లో లోకాయుక్తా, సీబీ సీఐడీ ద్వారా విచారణ చేయిస్తే బాగుంటుందన్న అభిప్రాయానికి వచ్చాం. ఇప్పటికే సిట్ ఏర్పాటు చేశాం. అందులో జరిగిన అన్ని అక్రమాలను ఎఫ్ఐఆర్ నమోదు చేసి విచారణ ప్రక్రియ పూర్తి చేసి చార్జ్‌సిట్ దాఖలు చేసేందుకు ప్రత్యేక ప్రక్రియ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

## జీఎస్ఎల్‌వీ ఎఫ్-10 ప్రయోగం వాయిదా

ఓ ప్రాంతానికి సంబంధించిన రియల్ టైమ్ ఇమేజ్‌లను ఈ ఉపగ్రహం అందిస్తుంది. ప్రక ృతి విపత్తులను కూడా ఇది మానిటర్ చేస్తుంది. జీశాట్-1 బరువు 2275 కిలోలు. శ్రీహరికోటలోని రెండవ లాంచ్ ప్యాడ్‌ను నుంచి జీఎస్ఎల్వీ రాకెట్‌ను ప్రయోగిస్తారు. 18 నిమిషాల తర్వాత జీశాట్-1 ఉపగ్రహం... జీటీవో కక్ష్యలోకి చేరుకుంటుంది. జియోస్టేషనరీ ఆర్బిట్ భూమికి సుమారు 36వేల కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. జీశాట్-1 ఉపగ్రహం ఏడేళ్ల పాటు పనిచేయనున్నది.

## కరోనా వైరస్‌ను ఎదుర్కొనేందుకు సర్వం సన్నద్ధం

8,753 పిపిఈ 714, సాధారణ మాస్కులు 47,255 సిద్ధంగా ఉన్నాయన్నారు. నౌకాదళం సిఆర్పిఎఫ్ విశాఖపట్నం పోర్టు గంగవరం పోర్టు విమానాశ్రయం అధికారులతో సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేశామన్నారు. అన్ని మార్గాలను అన్ని ఆసుపత్రులను సన్నద్ధం చేశామని తెలిపారు. ప్రజలలో అవగాహన కల్పించేందుకు జిల్లాలో హోర్డింగ్ లు, పత్రికా టీవీ ప్రకటనలు, ఇచ్చేందుకు స్వచ్ఛంద సేవా సంస్థల సేవలను వినియోగించుకుంటూ విస్తృత ప్రచారం చేయనున్నట్లు చెప్పారు. ఎటువంటి పరిస్థితులు ఎదురైనా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉన్నదని వెల్లడించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్‌తో బాటు జీవీఎంసీ అదనపు కమిషనర్ తమీమ్ అన్సారియా, డిఎం అండ్ హెచ్ఓ తిరుపతి రావు, డి సి హెచ్ డాక్టర్ నాయక్, చాతీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయ్ కుమార్, డిఆర్డిఏ పిడి విశ్వేశ్వరరావు, జిల్లా పంచాయతీ అధికారి గోవిందరావు, డి ఈ ఓ లింగేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉగాదికి 25 లక్షల మందికి ఇళ్ల పట్టాలు

జన్‌లో 91 లక్షలతో చేపట్టనున్న సీసీరోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వెల్లంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. సామాన్యుడి సొంతింటి కల నెరవేర్చాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమన్నారు. వైఎస్ జగన్ సీఎంగా అధికారం చేపట్టిన తర్వాత నియోజకవర్గ అభివ ృద్ధి కోసం నిధుల కేటాయింపుకు పెద్ద పీఠ వేశారని చెప్పారు. పశ్చిమ నియోజకవర్గంలో రోడ్డు, డ్రైనేజీ, తాగునీటి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. వందలాది కోట్లతో నియోజకవర్గ అభివ ృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయని తెలిపారు. గత ప్రభుత్వ తప్పిదాలను సరి చేసి విజయవాడను సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు సీఎం జగన్ క ృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

# డీఆర్ఎస్‌సీ సమావేశానికి 95 మంది ఎంపీల హాజరు నిల్...

## రాజ్యసభ చైర్‌పర్సన్ ఎం.వెంకయ్యనాయుడు అసంతృప్తి

న్యూఢిల్లీ: వివిధ శాఖలకు సంబంధించిన పార్లమెంటరీ స్థాయీ కమిటీ (డీఆర్ఎస్‌సీ) సమావేశాలకు పెద్ద సంఖ్యలో ఎంపీల గైర్హాజరుపై రాజ్యసభ చైర్‌పర్సన్ ఎం.వెంకయ్యనాయుడు అసంత ృప్తి వ్యక్తం చేశారు. ఫిబ్రవరి 1న బడ్జెట్ సమర్పణ అనంతరం ఇంతవరకూ జరిగిన పలు పార్లమెంటరీ స్థాయీ కమిటీల సమావేశాలకు ఒక్కసారి కూడా హాజరు కాని ఎంపీలు 95 మందికి పైగా ఉన్నారని ఆయన తెలిపారు. రాజ్యసభ సెక్రటేరియట్ నిర్వహించిన ఎనిమిది శాఖలకు చెందిన డీఆర్ఎస్‌సీ సమావేశాల సమీక్ష గురించి వెంకయ్యనాయుడు మాట్లాడుతూ, పార్లమెంటు విరామ సమయంలో 20 సమావేశాలు జరిగాయని, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖపై ఏర్పాటు చేసిన కమిటీ సమావేశానికి అత్యధికంగా 65.5 శాతం సభ్యులు హాజరయ్యారని చెప్పారు. వాణిజ్య శాఖ డీఆర్ఎస్‌సీ సమావేశానికి అత్యల్పంగా 32.3 శాతం అటెంటెన్స్ నమోదైందని తెలిపారు. హోం శాఖ డీఆర్ఎస్‌సీ సమావేశానికి 54.8 శాతం, పరిశ్రమల డీఆర్ఎస్‌సీ సమావేశానికి 43.55 శాతం హాజరు నమోదైందని చెప్పారు. గత డీఆర్ఎస్‌సీ సమావేశాల్లో 29 మంది ఎంపీల గైర్హాజర్ కాగా, ఈసారి ఒక్కసారి కూడా సమావేశాలకు హాజరుకాని ఎంపీల సంఖ్య 95కి పెరిగిందన్నారు. ఇది చాలా అసంత ృప్తి కలిగిస్తోందని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు.

# ఢిల్లీ అల్లర్లలో మృతి చెందిన వారి కోసం సిపిఎం విరాళాల సేకరణ



సబ్బవరం : సబ్బవరం మండలం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇటీవలి ఢిల్లీలో పౌరసత్వ సవరణ చట్టం, జాతీయ జనాభా లెక్కల రిజిస్ట ర్ పై జరిగిన అల్లర్లలో మృతి చెందిన వారి కుటుంబాలకు క్షత గాత్రల కుటుంబాలకు సహాయం పడేందుకు విరాళాల సేకరణ సబ్బవరం మండల కేంద్రంలో బుధవారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా సిపిఎం కమిటీ సభ్యుడు గండి నాయన బాబు, మండల ప్రధాన కార్యదర్శి ఉప్పాడ సత్యవతి మాట్లాడుతూ ఢిల్లీ లో జరిగిన అల్లర్లలో బిజెపి , ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు దాడిలో సాధారణ పౌరులు 52 మంది మరణించగా సుమారు 200 మందికి పైగా క్షతగాత్రులుగా మిగలటం విచారకరమని అన్నారు, అయితే వీరికి కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ఎలాంటి సాయం ప్రకటించకపోవడం అన్యాయమని డిమాండ్ చేశారు, ఈ చర్యలను ఖండిస్తూ చనిపోయిన క్షత గాత్రుల అయినా వారి కుటుంబానికి కనీసం సహాయం అందించి ఆర్థికంగా ఆదుకోవాలని ఉద్దేశంతో పార్టీ ఆదేశాల మేరకు విరాళాలు సేకరిస్తున్న ట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీ ఫి ఎమ్ నాయకులు ఎం గౌరీష్ , చంటి తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి అండగా ఉంటాం

- జనసేన పార్టీ కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్
- జన సైనికుని కుటుంబానికి పరామర్శ



విశాఖపట్నం: విశాఖపట్నం నగరానికి చెందిన జన సైనికుడు దువ్వి వెంకట నాగేంద్ర అశోక్ ఇటీవల హఠాత్తుగా కన్నుమూశారు. ఉన్నత విద్యావంతుడైన ఈ యువకుడు తొలి నుంచి జనసేన పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు.

అశోక్ మరణం గురించి తెలుసుకున్న జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ బుధవారం ఉదయం ఆ కుటుంబాన్ని పరామర్శించారు. అశోక్ చిత్రపటానికి నివాళులర్పించారు. అశోక్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కుటుంబానికి అన్ని విధాలుగా పార్టీ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.

# 6న డయల్ యువర్ యూనివర్సిటీ

## విద్యార్థుల సందేహాలకు ఫోన్‌లో సమాధానమివ్వనున్న అధికారులు

ఆంధ్ర విశ్వకళాపరిషత్: ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ప్రతీ నెల మెదటి శుక్రవారం డయల్ యువర్ యూనివర్సిటీ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ నెల 6వ తేదీ ఉదయం 10.30 నుంచి 11.30 గంటల వరకు వర్సిటీ అధికారులు విద్యార్థుల సందేహాలకు ఫోన్‌లో సమాధానమిస్తారు. విద్యార్థులు 0891 2844455 నంబరుకు ఫోన్ చేసి తన సందేహాలకు అధికారుల దృష్టికి తీసుకువెళ్లవచ్చును. ప్రతీ నెల మొదటి శుక్రవారం డయల్ యువర్ యూనివర్సిటీని నిర్వహించడం జరుగుతుదని పరిపాలనా విభాగం డిఆర్ ఎం.వి.ఎస్.ఎస్ ప్రకాష్ ఒక ప్రకటనలో తెలిపారు.

# మార్చి 6న జైల్‌భరో జయప్రదం చేయండి

## సిఐటియు పిలుపు

విశాఖ సిటీ: శ్రామిక మహిళలపై జరుగుతున్న వేధింపులు, అత్యాచారాలు, దాడులను నిరసిస్తూ మార్చి 6వ తేదీన దేశవ్యాప్తంగా జరుగుతున్న జైల్‌భరోలో జిల్లాలో ఉన్న శ్రామిక మహిళలంతా పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు విశాఖ జిల్లా కమిటీ పిలుపునిస్తోంది. స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సిటు నేతలు మాట్లాడుతూ శ్రామిక మహిళలు ఇటు కుటుంబాలను సాకుతూ, అటు ఉత్పత్తి, సేవా రంగాల్లో విశేష కృషి చేస్తున్నారు. అటువంటి శ్రామిక మహిళలపై పని ప్రదేశాల్లోనూ, నివాసాల్లోనూ అనేక వేధింపులు, దాడులు, అత్యాచారాలకు గురౌతున్నారు. వీరికి రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వాలు చట్టాల పేరుతో తూ.తూ. మంత్ర చర్యలతో సరిపెట్టడడంతో రోజు రోజుకు ఈ వేధింపులు పెరుగుతూనే ఉన్నాయన్నారు. చట్టాలను కాపాడాల్సిన ప్రజాప్రతినిధులే మహిళల మనోభావాలు దెబ్బతినేలా నీచంగా మాట్లాడుతున్నారు. వేధింపులకు వ్యతిరేకంగా, ఉద్యోగ భద్రతకై "అంతర్జాతీయ మహిళా దినోత్సవం" సందర్భంగా మార్చి-6న విశాఖ జిల్లాలో అనకాపల్లి, నర్సీపట్నం, పాడేరు ఆర్.డి.ఓ. ఆఫీసులవద్ద, భీమిలి, అరుకు, నక్కపల్లిల్లో జరిగే "జైల్ భరో" ఆందోళనలలో పాల్గొని జయప్రదం చేయాలని సిటు పిలుపునిస్తున్నదని అన్నారు.

# విద్యార్థులు ప్రత్యక్ష జ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

## కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించిన రిజిస్ట్రార్ వి.క్రిష్ణమోహన్




ఆంధ్ర విశ్వకళాపరిషత్: విద్యార్థులు శాస్త్ర విజ్ఞానంతో పాటు ప్రత్యక్ష జ్ఞానాన్ని పొందే ప్రయత్నం చేయాలని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ అన్నారు. బుధవారం ఉదయం ఏయూ అనువర్తిత గణిత శాస్త్ర విభాగంలో నూతనంగా అభివృద్ధి చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను రిజిస్ట్రార్ ప్రారంభించారు. డిఎస్‌టి నిధులు సుమారు రూ 26 లక్షలతో దీనిని విద్యార్థులకు ఉపయుక్తంగా తీర్చిదిద్దారు. విద్యార్థులకు కాలానుగుణంగా ప్రత్యక్ష జ్ఞానాన్ని అందించే దిశగా కంప్యూటర్ ల్యాబ్ ఉపకరిస్తుందన్నారు. కార్యక్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి.వినోదరావు, విభాగాధిపతి విజయశాంతి, బిఓఎస్ చైర్మన్ ఆచార్య రాజేంద్ర ప్రసాద్, పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి ఆలయ అభివృద్ధి పనుల నిమిత్తం విరాళం

విశాఖ సిటీ: విశాఖపట్నం వాస్తవ్యులు గంటి నరసింహమూర్తి వారు వారి సతీమణి లేటు గంటి అలివేలు వారి పేరున శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయ అభివృద్ధి నిమిత్తం రూ. 1,16,000లు శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం యొుక్క దత్తత దేవాలయమయిన శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం, అంబికా బాగ్‌నందు ధ్వజస్తంభ నిర్మాణం కొరకు పై నగదును చెక్కు రూపంలో దేవస్థాన అధికారులకు అందజేశారు.



# ప్రజా సంక్షేమానికి పెద్దపీట

- జగనన్న పాలనలో అనేక సంక్షేమ పథకాలు
- 35వ వార్డు వైకాపా అధ్యక్షుడు కట్టుమూరి సతీష్



కంచరపాలెం: జీవీఎంసీ 35వ వార్డులో 64.68 లక్షలతో కస్తూరి నగర్ 1, 2, సంజీవయ్య కోలని 1,ఎ ల్లబెల్లి వారి వీధి ప్రాంతాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టు, సైడ్ వాల్సు, మెట్లు, బిటి రోడ్ తదితర పలు వార్డు అభివృద్ధి పనులకు ఆయన బుధవారం కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. పనులను సత్వరమే పూర్తిచేసి ప్రజలకు సౌకర్యాలు సమకూర్చాలని అధికారులకు, కాంట్రాక్టు సిబ్బందికి సూచించారు. ఏళ్లుగా నవీకరణకు నోచుకోని మార్గాలకు ప్రస్తుత పనులతో కొత్త రూపు వస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో సేనాపతి అప్పరావు, చిన్న, సిద్దార్థ, క ృష్ణ, వై వి ఎన్ రాజు, ఎం వి రమణ, లావణ్య, సరోజిని, సురేష్, క ృపారావు, శ్రీను, సిధి వినాయక సేవా సంఘం , శ్రీ నూకాంబిక్స్ సేవా సంఘం, శ్రీ గౌరీ పరమేశ్వర సేవా సంఘం సభ్యులు, గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యన్న తనయుడు రాజేష్ రిసెప్షన్



నర్సీపట్నం: బుధవారం నర్సీపట్నంలో స్టార్ హోమ్స్ సమీపంలో మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు రెండో తనయుడు చింతకాయల రాజేష్ రిసెప్షన్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేలాది మంది టీడీపీ నాయకులు, నాయకులు, ప్రముఖులు హాజరై నూతన వధువరులు రాజేష్, దివ్యశ్రీలను ఆశీర్యదించారు. మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ దంపతులు తదితరులు వచ్చి ఆశ్వీరించారు.

# ప్రపంచాన్ని నడిపించే శక్తి కంప్యూటర్ నిపుణుల సొంతం

## వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



ఆంధ్ర విశ్వకళాపరిషత్ : ప్రపంచాన్ని నడిపించే శక్తి కంప్యూటర్ ఇంజనీరింగ్ నిపుణుల సొంతమని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం ఏయూ మహిళా ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ ఇంజనీరింగ్ విభాగం నిర్వహిస్తున్న జాతీయ సదస్సు రీబూట్ 2020ను ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంప్యూటర్ సైన్స్ అభ్యశించే వారు నిరంతర అభ్యాసకులుగా నిలవాల్సిన అవసరం ఉందని అన్నారు. కాలానుగుణంగా మార్పులకు లోనవుతూ నూతన సాంకేతికతలను అంది పుచ్చుకోవాలన్నారు.

తద్వారా ఈ రంగంలో ఉన్నతంగా రాణించడం సాధ్యపడుతుందన్నారు. మార్పును ఆకళింపు చేసుకుంటూ, నూతన సాంకేతికతకు అనుగుణంగా సాగాల్సిన అవసరం ఉందన్నారు. తద్వారా పరిశ్రమలో ముందుగా రాణిస్తారన్నారు. సదస్సు ప్రత్యేక సంచికను వీసీ ప్రసాద రెడ్డి ఆవిష్కరించారు.

ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.ప్రమీల దేవి మాట్లాడుతూ నేటి తరం విద్యార్థులు అత్యంత ఆసక్తి చూపే శాస్త్ర విజ్ఞానం కంప్యూటర్ ఇంజనీరింగ్ అని అన్నారు.ఈ రంగంలో విద్యార్థులకు విస్తృత అవకాశాలు లభించడం దీనికి కారణమన్నారు. విభాగాధిపతి ఆచార్య ప్రజ్ఞ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా రీబూట్ సాంకేతిక, సాంస్కృతిక సమ్మేళనాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. విభాగానికి చెందిన 80 శాతం విద్యార్థులు ప్రముఖ బహుళజాతి సంస్థల్లో ఉపాధిని సాధించడం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో ఆచార్య ఎస్.కె భట్టి, సుశీలభాయి, డాక్టర్ జి.శిరీష, డాక్టర్ ఎస్.అరుణ తదితరులు పాల్గొన్నారు. వివిధ పోటీలలో విజేతలుగా నిలచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు.

# అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన




కొయ్యూరు: కొయ్యూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిదిలోని అంగన్వాడీల అసోసియేషన్ (ఏఐటియుసి) కమిటీని కేడిపేట అల్లూరి పార్కులో ఎన్నుకోవడం జరిగింది. సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.అప్పలరాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అంగన్వాడీల క్షేత్ర స్థాయి సమస్యలపై చర్చించడం జరిగింది. రిటైరుమెంట్ బెనిఫిట్ పింఛన్లు, మినీ వర్కర్ల ఎన్‌హేన్స్‌మెంట్‌పై ప్రధానంగా అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని నిర్ణయించారు. సెల్‌ఫోన్ల భారం, వేసవి సెలవులపై తక్షణమే ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. 6వ తేదీన కొయ్యూరులోనే ప్రాజెక్టు కార్యాలయం వద్ద ధర్నా ఉంటుందన్నారు. సంఘం ఏఐటియుసి మండల గౌరవ అధ్యక్షులు పొట్టిక సత్యనారాయణ, ప్రాజెక్టు కన్వీనర్‌గా మాదాల దేవుడమ్మ (వెలగలపాలెం), కోకన్వీనర్‌గా నిర్మలాదేవి(అంకంపాలెం)లను సభ్యులు ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటలక్ష్మి (కినపర్తి), సాయికుమారి, టి.గీత, గిరిజన సంఘం నాయకులు ఇ.దేముడు, కె.బుల్లబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలకు సిద్ధమౌతున్న అధికారులు

కోటవురట్ల: స్థానిక సంస్థల ఎన్నికలకు అధికారులు సిద్దమౌతున్నారు. కోటవురట్ల మండల పరిషత్ కార్యాలయానికి వచ్చిన ఎన్నికల సామగ్రిని ఎంపిడిఒ సువర్ణరాజు పరిశీలించారు. బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల మెటీరియల్‌ను అధికారులు పరిశీలించారు. ఓటర్ల జాబితాలను అందుబాటులో ఉంచుతున్నారు. ఆయనతో పాటు ఈవోపిఆర్‌డి కొండలరావు, ఎన్నికల ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

# చంద్రంపాలెం ఉన్నత పాఠశాల విద్యార్థునులకు స్కాలర్ షిప్



మధురవాడ : మహా విశాఖ 4 వ వార్డ్ పరిధి చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 8వ తరగతి చదువుతున్న పప్పు మానస, మనుసహర్షిత అను విద్యార్థినులు నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్ షిప్ (చీవీమీ) స్కీమ్ కింద అర్హత సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు యమ్.రాజబాబు తెలిపారు, వీరికి సంవత్సరానికి పన్నెండు వేలు స్కాలర్ షిప్ చొప్పున నాలుగు సంవత్సరాల పాటు అందిస్తారన్నారు.

ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు యమ్.రాజబాబు, ఏ.జయప్రద, పి.యమ్.సి. చైర్మన్ మరుపిల్లి శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యులు పిళ్లా సూరిబాబు తదితరులు అభినందించారు.

# రివర్స్ టెండర్లు అంటూ రాష్ట్ర అభివృద్ధిని రివర్స్ చేశారు

- గ్రామ, మండల స్థాయిలో ఫ్యాక్షన్ రాజకీయాలు చూస్తున్నాం
- కేంద్రం నుండి నిధులు రాబట్టలేకపోయిన వైసీపీ ప్రభుత్వం
- 22 ఎంపీలు, 151 అసెంబ్లి స్థానాలు కైవశం చేసుకున్నా ప్రత్యేక హోదా తీసుకు రాలేకపోయారు
- భూదందాలకు పాల్పడేందుకే మూడు రాజధానుల ఏర్పాటు
- వైసీపీది ఫ్యాక్షన్ పాలన
- రాక్షస పాలవను అడ్డుకోవడానికే జనసేన బీజేపీతో పొత్తు
- మీడియా సమావేశంలో జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్



కంచరపాలెం : రివర్స్ టెండర్లు అంటూ రాష్ట్ర అభివృద్ధిని రివర్స్ చేసి ఒక ప్రణాళిక లేకుండా ప్రస్తుత వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని పాలిస్తుందని జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. ఈమేరకు జీవీఎంసీ 39 వ వార్డు పరిధి మాధవధార వుడా కోలని వద్ద నున్న జనసేన పార్టీ కార్యలయంలో బుధవారం ఉదయం ఏర్పాటు చేసిన మీడియా సమవేశంలో మట్లాడారు . గ్రామ , మండల స్థాయిలో ప్రస్తుతం ఫ్యాక్షన్ రాజకీయాలు చూడవలసిన దుస్థితి ఏర్పడిందన్నారు .వైసీపీ ఫ్యాక్షన్ పాలన,రాక్షస పాలనను అడ్డుకోవడడంతో పాటుగా వెనకబడిన ఉత్తరాంధ్రకు న్యాయం చేయాలనే సంకల్పంతోనే అధ్యక్షులు పవన్ కళ్యాణ్ బీజేపీతో జనసేన పొత్తు పెట్టుకుని ఒక ప్రణాళికతో జనసేన ముందుకు సాగుతుందని అన్నారు . గడిచిన తోమిదేళ్ళ పాలనలో ఆంద్ర రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని ఆరోపించిన ఆయన రాష్ట్ర బర్జెట్ లో జనవరి వాగ్దానాలు కేవలం 42 శాతం మాత్రమే పూర్తి చేశారని పెర్కొన్నారు . ఎన్నికల సమయంలో ప్రజలు భారీ మెజారిటీ తో వైకాపా నాయకులను గెలిపిస్తే కేంద్రం మెడలు వంచి రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధిస్తామన్న వైసిపి నాయకులు 22 ఎంపీ లు , 151 అసంబ్లి స్థానాలు కైవసం చేసుకున్న వైసిపి ప్రభుత్వం ప్రత్యేక హోదా ఎందుకు తీసుకు రాలేకపోయారని ప్రశ్నించారు ...

వైసీపీది అసమర్ధ ప్రభుత్వంవిభజన చట్టాన్ని అనుసరించి వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రతి ఏటా కేంద్ర ప్రభుత్వం రూ. 150 కోట్లు కేటాయిస్తుంది. గత మూడేళ్లుగా రాష్ట్రానికి ఆ నిధులు వచ్చాయి. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ నిధులనుతెచ్చుకోలేకపోయింది. దీనికి కారణం యుటిలైజేషన్ సర్టిఫికేట్లు సమయానికి కేంద్రానికి ఇవ్వలేదు. దింతో జిల్లాలోని ఏజెన్సీలో కనీస మౌలిక సౌకర్యాలు లేవు. ఈ నిధులు తెచ్చుకొని ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించాలనేఆలోచన వైసిపి ప్రభుత్వానికి లేకపోవడం బాధాకరమన్నారు. జీవనోపాధి కొరకు వలసలు అధికంగా ఉన్న ప్రాంతల్లో భూ దందాలకు పాల్పడేందుకు మూడు రాజధానుల ఏర్పాటుకు వైసిపి ప్రభుత్వం పూనుకుందని ఆరోపించారు. అబివృద్ధి చెందిన విశాఖలో కేంద్ర సంస్థలు అనేకమున్నాయని విశాఖలో మద్యతరగతి కుటుంబాలకు జివనోపాధి దొరికే విదంగా పరిశ్రమలు తేవాల్సిన అవసరం ఎంతైన వుందన్నారు. నవరత్నాల కోసం పేదల భూములు , ఆర్మీ ఎసెంట్ భూములను సైతం స్వాదీనం చేసుకుంటున్నారని మండిపడ్డారు. అందుకు సంబందించి కొంత మంది యువకులతో జనసేన లీగల్ టీం ఏర్పాటు చేయడం జరిగిందని . బాధితుల వివరాలు , ప్రభుత్వం సేకరించిన భూమి వివరాలు జనసేన లీగల్ టీం సేకరించి జనసేన ప్రధాన కార్యాలయానికి నివేదిక సమర్పించనుందని నివేదిక అధారంగా ఉగాది నుండి ప్రజల్లోకి వెళ్ళి ప్రభుత్వ వైఫల్యాలు ప్రజలకి వివరిస్తామని తెలిపారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టుతో పాటు అనేక ప్రాజెక్టులు అర్ధంతరంగా నిలిచిపోయాయన్నారు. ఏడాదిన్నరగా బిల్లులు చెల్లించక పోవడంతో కాంట్రాక్టర్లు పనులు చేయడం లేదని, ఈవిషయంలో ప్రభుత్వానికి హైకోర్టు మొట్టికాయ వేసినా స్పందన లేదన్నారు. చేసిన పనులకు చెల్లించాల్సిన రూ.1400 కోట్ల రూపాయ లను ప్రభుత్వం స్వప్రయోజనాల కోసం ఉపయోగించు కోవడం బాధాకరమని అన్నారు. క్షేత్ర స్థాయిలో సమావేశాలు నిర్వహించి పెద్ద ఎత్తున జనసేన పార్టీ లోకి యువతకి ఆవకాశం కల్పిస్తామని స్పష్టం చేసారు.

# విజయభాను సంపాదకీయం

## మహమ్మారిలా సామాజిక మాధ్యమం

రోజుకు రెండు గంటలకు మించి సోషల్ మీడియాలో గడిపితే మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. చిన్నపిల్లలు మందబుద్ధులవుతున్నారు. పెద్దవారు మానసిక ఒత్తిడులకు లోనవుతున్నారు. అవసరాలను తీర్చడానికే పరిమితం కాకుండా సోషల్ మీడియా దారి మళ్లి అనేక అకృత్యాలకు హేతువు అవుతున్నది. దీనివల్ల కుటుంబాలు కూడా కూలుతున్నాయి. మనిషి సమూహంలోనే ఒంటరివాడై మానసిక రుగ్మతలకు గురవుతున్నాడు. ప్రధాని నరేంద్రమోదీ ఫేస్‌బుక్, ట్విటర్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్‌లను వీడాలని ఆలోచిస్తున్నట్టు ట్విటర్ ద్వారా తెలుపడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఆధునిక టెక్నాలజీని అద్భుతంగా వినియోగించుకునే నేతల్లో ఒకరిగా పేరుగాంచిన మోదీ అకస్మాత్తుగా వాటిని వీడాలనుకోవడం ఆలోచింపచేస్తున్నది. ఆయన తన నిర్ణయాన్ని ట్విటర్‌లో పోస్ట్ చేసిన కొన్ని గంటల వ్యవధిలోనే లక్షలాదిమంది వీక్షకులు స్పందించారు. సోమవారం అర్ధరాత్రి వరకే 35 వేల మందికి పైగా రీ ట్వీట్ చేశారు. లక్షా పదివేల మంది లైక్ చేశారు. 2009 జనవరిలో ట్విటర్‌లో చేరిన మోదీకి ప్రస్తుతం ఐదున్నర కోట్లమంది ఫాలోవర్స్ ఉన్నారు. ఫేస్‌బుక్‌లో 4.4 కోట్ల మంది, ఇన్‌స్టాగ్రామ్‌లో మరో మూడు కోట్ల మందికి పైగా ఆయన్ను అనుసరిస్తారు. ఇంతటి ప్రభావశీలమైన సోషల్ మీడియాను వీడాలనే నిర్ణయాన్ని మోదీ కాకతాళీయంగా తీసుకున్నారని అనుకోలేం. సామాజిక మాధ్యమం కారణంగా సమాజంలో అనేక విపరీతాలు చోటు చేసుకుంటున్నాయి. హింసా ప్రవృత్తులు, పెడధోరణులు పెరుగుతున్నాయి. సోషల్ మీడియాలో కాలక్షేపం చేయటం, అదొక వ్యసనంగా మారటం కూడా జరుగుతున్నది. సోషల్ మీడియా కారణంగా పుస్తకాలు చదువటం తగ్గిపోయిందని ఈ మధ్యనే మోదీ వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో మోదీ సోషల్ మీడియాకు దూరంగా ఉంటానన్న నిర్ణయం అందరినీ ఆలోచింపచేస్తుందనటంలో సందేహం లేదు. ప్రపంచవ్యాప్తంగా సామాజిక మాధ్యమాల విప్లవం ప్రజల జీవనాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నది. ఇంటర్నెట్, స్మార్ట్ ఫోన్లు అందరికీ అందుబాటులోకి వచ్చిన ఈ కాలంలో ప్రపంచం అరచేతిలో ఇమిడిపోతున్నది. సోషల్ మీడియాను వాడుతున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగిపోతున్నది. ప్రపంచవ్యాప్తంగా సోషల్ మీడియా ఖాతాదారుల సంఖ్య 302 కోట్లకు చేరుతుందని నిపుణులు చెబుతున్నారు. 2021నాటికి భారత్, చైనా దేశాల నుంచే 110 కోట్ల మంది సోషల్ మీడియా ఖాతాదారులుంటారు. మన దేశంలో 35 కోట్ల మంది దాకా ఉంటారని అంచనా. అభివృద్ధి చెందిన అమెరికా, యూరప్ దేశాలతో పోలిస్తే, భారత్‌లో సెల్‌ఫోన్ వినియోగం ఎక్కువ స్థాయిలో ఉండటం విశేషం. అయితే ఇంటర్నెట్, సోషల్ మీడియా అందరికీ అందుబాటులోకి వచ్చిన తర్వాత మనుషుల మధ్య సంబంధాలు పెరిగిపోయాయి. సమాచారం, విజ్ఞానం ఎల్లప్పుడూ అందుబాటులో ఉండటం కారణంగా జ్ఞానం పరివ్యాప్తం అయ్యింది. కుగ్రామంలోని వ్యవసాయదారుడు మొదలు, విద్యార్థి దాకా అవసరమైన విజ్ఞానాన్ని పొందుతూ జీవితాన్ని తీర్చిదిద్దుకుంటున్నారు. సామాజిక మాధ్యమాన్ని సద్వినియోగం చేసుకొని ఎదుగుతున్నారు. ఇవ్వాళ సోషల్ మీడియా లేకుండా ఒక్క రోజును ఊహించలేం. మానవానుబంధాలనుంచి, ఉత్పత్తుల దాకా సకల సామాజిక, ఆర్థిక జీవనం సోషల్ మీడియాపై ఆధారపడి ఉన్నది. మార్క్ జూకర్ బర్గ్ ఫేస్‌బుక్‌ను ఆవిష్కరిస్తూ విశ్వమానవ స్నేహసబంధాలకు పెద్దపీట వేశాడు. అలాగే ఫేస్‌బుక్ ఆశయాన్ని వివరిస్తూ- ఈ ప్రపంచం తెరిచిన పుస్తకంగా ఉండాలి. ప్రతిఒక్కరూ తమ ఇష్టాయిష్టాలను స్వేచ్ఛగా పంచుకోగలుగాలి. స్నేహ సంబంధాలు ఖండాలు దాటాలి. స్నేహ సామ్రాజ్యం విస్తరించాలి అని ఆకాంక్షించాడు. జూకర్‌బర్గ్ ఆశించిన విధంగానే సామాజిక మాధ్యమం ప్రపంచ ప్రజలను చేరువ చేసింది. కానీ ఇదంతా నాణానికి ఒక పార్శ్వమే. ప్రపంచవ్యాప్తంగానూ, దేశంలోనూ పెరుగుతున్న సామాజిక హింసలో సోషల్ మీడియా పాత్ర, ప్రమేయం చర్చనీయాంశం అవుతున్నది. సోషల్ మీడియా ఎప్పుడైతే ఆధునిక మానవుని జీవితంలో భాగమైపోయిందో, నాటి నుంచి ఏదీ గోప్యం కాకుండా పోయింది. వ్యక్తిగతానికి, సామాజికానికి మధ్య ఉన్న సన్నని హద్దు చెరిగిపోయింది. పిల్లల నుంచి పెద్దల దాకా, విద్యావంతుల నుంచి నిరక్షరాస్యుల వరకు అందరికీ స్మార్ట్ ఫోన్లు అందుబాటులోకి వచ్చిన తర్వాత సామాజిక మాధ్యమం పెద్ద మహమ్మారిగా మారిపోయింది. గంటలకు గంటలు సెల్‌ఫోన్లలో గడుపటం ద్వారా విలువైన పనిగంటలు నష్టపోతున్నాం. రోజుకు రెండు గంటలకు మించి సోషల్ మీడియాలో గడిపితే మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి.

## ఎన్ఆర్‌సిపై జగన్ నిర్ణయం పట్ల హర్షం

### కృతజ్ఞతలు తెలిపిన వైస్సార్సీపీ ముస్లిం నేతలు



విశాఖ సిటీః ఎన్పీఆర్‌కు సంబంధించి 2010లోని నిబంధనలనే ఇప్పుడు కూడా పాటించాలని కేంద్రాన్ని కోరతామని ముఖ్యమంత్రి జగన్ ప్రకటించడం పట్ల కోస్తా ఆంధ్ర మైనార్టీ అధ్యక్షులు ఐ.హెచ్.ఫరూక్ హర్షం వ్యక్తం చేశారు. విశాఖ నగర పార్టీ కార్యాలయంలో కోస్తా ఆంధ్ర మైనార్టీ అధ్యక్షులు ఐ.హెచ్.ఫరూక్ ఆధ్వర్యంలో ముస్లిం నేతలు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పౌర నమోదు పట్టిక నమోదులో పాత విధానాన్నే అనుసరించాలని ఎపి సిఎం జగన్ డిమాండు చేయటాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. ఎన్పీఆర్‌పై మైనారిటీల్లో నెలకొన్న ఆందోళనకు సంబంధించి పార్టీలో విస్తృతమైన చర్చజరిపి సరైన నిర్ణయం తీసుకొన్నారని ప్రశంసించారు. దీనిపై అసెంబ్లీ సమావేశాల్లో తీర్మానం చేయనుండటం పట్ల మైనారిటీ వర్గాలు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. తెలుగుదేశం కూడా అసెంబ్లీలో, కౌన్సిల్లో ఈ తీర్మానానికి మద్దతు ఇవ్వాలని కోరారు. సిఎఎ రాజ్యాంగ విరుద్ధమని నమ్ముతున్నామని, మోదీ సర్కారు సమాన హక్కులు అవకాశాలూ అనే రాజ్యాంగ హక్కుని కాలరాచిందని ఆరోపించారు. చంద్రబాబు నాయుడు ఇంత వరకూ ఎన్ఆర్పీ, సిఎఎల మీద స్పందించక పోవటం దారుణమని అన్నారు. అమరావతి తప్ప మరో సంగతి పట్టించుకోని తెలుగుదేశం ఇకనైనా వైకాపా ఎన్ఆర్పీ మీద చేసే తీర్మానానికి మద్దతు ఇవ్వాలన్నారు.

ఈ సమావేశంలో పార్లమెంట్ నగర మైనార్టీ విభాగ అధ్యక్షులు బర్కత్ అలీ, విశాఖ మైనారిటీ నేత, మాజీ కార్పొరేటర్ షరీఫ్, మైనార్టీ ముఖ్యనాయకులు షేక్ బాజీ, షబీర్ బేగం, కె.వి బాబా, షౌకట్ అలీ, జుబేర్, ఎం.డి ముఖ్బల్, అఫ్రూజ్, ఆజ్మ అలీ, ఎం.పి ముజీబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



విశాఖపట్నం పర్యటనకు వచ్చిన ఆంధ్రప్రదేశ్ చలనచిత్ర అభివృద్ధి సంస్థ అధ్యక్షుడు మరియు ప్రముఖ నటుడు టి. విజయచందర్ వీఎంఆర్‌డిఏ అధ్యక్షుడు ద్రోణంరాజు శ్రీనివాసరావుని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలసిన సందర్భంగా ఆయనను ద్రోణంరాజు శ్రీనివాసరావు దుశ్శాలువతో సత్కరించారు.

## వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు



విశాఖ సిటీః విశాఖ ఉత్తర నియోజకవర్గం 34వ వార్డు తాటిచెట్లపాలెంలో జీవీఎంసీ మినీ సూయజ్ ఫారంలో రూ. 49 లక్షలతో ప్లాట్ ఫారం పనులకు, వాసుదేవ నగర్‌లో 19 లక్షలతో గెడ్డ ప్రహరీ అభివృద్ధికి కేటాయించిన పనులకు విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు బుధవారం శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అధికారులు, 34వ వార్డు ప్రెసిడెంట్ పైడి రమణ, డీ శ్రీనివాస్ ,హరి పట్నాయక్, సన్నీ, నాని బాబు. జోగి నాయుడు, ఆదిలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ అల్లర్లలో మృతుల కుటుంబాలకు విరాళాలు సేకరణ



అచ్యుతాపురం : ఢిల్లీ అల్లర్లలో మృతుల కుటుంబాలను ఆదుకునేందుకు విరాళాలు ఇవ్వాలని సిపిఎం నాయకులు కోరారు . బుధవారం మండల కేంద్రమైన అచ్యుతాపురంలో ఢిల్లీ అల్లర్లలో మృతుల కుటుంబాలకు కోసం వారు విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటి సభ్యులు రొంగలి రాము , కర్రి అప్పారావు మాట్లాడుతూ సీపీఎం కేంద్ర కమిటి పిలుపు మేరకు విరాళాలు సేకరిస్తున్నామన్నారు .

ఈ కార్యక్రమంలో కూండ్రపు సోమునాయుడు , నాగేష్ , నూకరాజు తదితరులు ఉన్నారు .


## పంచాంగం

మాసం : ఫాల్గుణ ; తిథి: దశమి ఉ.8.18; ఆర్ద్ర ఉ.6.58; సా.వ.6.49ల 8.23.

గురువారం 05-03-2020

**మేషం** : ప్రముఖుల సహాయంతో ఒక సమస్య నుంచి క్షేమంగా బయట పడతారు. ఖర్చులు, చెల్లింపులు ప్రయోజనకరంగా ఉంటాయి. ఇతరుల విషయాలకు దూరంగా ఉండటం క్షేమదాయకం. రుణం ఏ కొంతైనా తీర్చాలన్న మీ సంకల్పం నెరవేరుతుంది. స్త్రీలు గృహాలంకరణ, విలాస వస్తువుల పట్ల శ్రద్ధ కనబరుస్తారు. **వృషభం** : పారిశ్రామిక రంగాల వారికి కార్మికులతో సత్సంబంధాలు నెలకొంటాయి. క్యాటరింగ్ పనివారలు, చేతివృత్తుల వారికి ఆశాజనకం. తరచూ వేడుకలు, శుభకార్యాలలో పాల్గొంటారు. ఆరోగ్యం విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. ఖర్చులు, చెల్లింపుల్లో ఏకాగ్రత వహించండి. విద్యార్థుల్లో ఏకాగ్రత, పట్టుదల చోటు చేసుకుంటాయి. **మిధునం** : మీ యత్నాలు కొంత ఆలస్యంగానైనా పరిపూర్ణంగా పూర్తవుతాయి. నూతన పెట్టుబడులు, వ్యాపారాలకు అనుకూలం. చేపట్టిన పనుల్లో శ్రమాధిక్యత, ప్రయాసలు ఎదుర్కొంటారు. స్త్రీలకు బంధువుల వైఖరి నిరుత్సాహం కలిగిస్తుంది. అవివాహితులు శుభవార్తలు అందుకుంటారు. బంధువులతో మనస్పర్థలు తలెత్తుతాయి. **కర్కాటకం** : వస్త్ర, బంగారం, వెండి, ఫ్యాన్సీ వ్యాపారులకు పురోభివృద్ధి. మిత్రుల సహకారంతో కొత్త యత్నాలు మొదలెడతారు. స్పెక్యులేషన్ రంగాల వారికి నిరుత్సాహం తప్పదు. **సింహం** :నిరుద్యోగులు, చేతి వృత్తుల వారికి ఆశాజనకం. వేడుకలు, శుభకార్యాల్లో అందరినీ ఆకట్టుకుంటారు. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. భాగస్వామిక చర్చల్లో కొత్త విషయాలు చోటు చేసుకుంటాయి. ఆర్థిక లావాదేవీలు సామాన్యంగా ఉంటాయి. **కన్య** :ఆత్మీయుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. వ్యాపారాలకు కొత్త కొత్త పథకాలు, ప్రణాళికలు రూపొందిస్తారు. దంపతుల మధ్య పలు ఆలోచనలు చోటు చేసుకుంటాయి. ధన వ్యయంలో ఏకాగ్రత వహించండి. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. ఎదురు చూడకుండానే మీకు కొత్త అవకాశాలు లభిస్తాయి. **తుల** : ఖర్చులు, చెల్లింపుల్లో ఏకాగ్రత వహించండి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచివి కాదని గమనించండి. వస్త్ర, ఫ్యాన్సీ, మందులు, రసాయన సుగంధ ద్రవ్య వ్యాపారులకు పురోభివృద్ధి. కోర్టు వ్యవహారాలలో ప్లీడరు, ప్లీడరు గుమస్తాలకు ఊహించని చికాకులు ఎదురవుతాయి. ఖర్చులు అధికమవుతాయి. **వృశ్చికం** :ఆలయాలను సందర్శిస్తారు. బంధువులతో తెగిపోయిన సంబంధాలు బలపడతాయి. ఆత్మీయుల కలయిక సంతోషం కలిగిస్తుంది. వ్యాపారాభివృద్ధికై చేయు కృషిలో రాణిస్తారు. రావలసిన ధనం అందటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. మీ కార్యక్రమాలు, పనులు వాయిదా వేసుకోవాల్సి వస్తుంది. **ధనుస్సు** :వ్యాపారాల విస్తరణలు, పరిశ్రమల స్థాపనలకు కావలసిన అనుమతులు మంజూరు కాగలవు. ఒక వ్యవహారం నిమిత్తం న్యాయ వాదులతో సంప్రదింపుల ు జరుపుతారు. గృహంలో ఒక శుభకార్యానికి అనువైన పరి స్థితులు నెలకొంటాయి. మీ విలువైన వస్తువులు, పత్రాల విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. **మకరం** :స్త్రీలకు బంధువుల రాక వల్ల ఒత్తిడి, పనిభారం అధికమవుతాయి. పత్రిక, ప్రైవేటు సంస్థల్లోని వారికి యాజమాన్యం తీరు ఆందోళన కలిగిస్తుంది. చేతివృత్తులు, క్యాటరింగ్ పనివారలకు సదవకాశాలు లభిస్తాయి. గృహ నిర్మాణాలు, మరమ్మతులు అనుకూలిస్తాయి. **కుంభం** :తలచిన పనుల్లో జయం లాంటి శుభ సూచకాలున్నాయి. ఎంత ధనం వెచ్చించినా కోరుకున్న వస్తువు దక్కించుకుంటారు. స్త్రీలకు నూతన పరిచయాలు, చుట్టుప్రక్కల వారి నుంచి ఆహ్వానాలు అందుతాయి. హామీలు, మధ్యవర్తిత్వాలకు దూరంగా ఉండటం మంచిది. ఒక వ్యవహారం అనుకోకుండా మీకు అనుకూలిస్తుంది. **మీనం** :ఆడిటర్లు, అకౌంట్స్ రంగాల వారికి ఒత్తిడి, పనిభారం అధికం. నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిల దొక్కుకుంటారు. క్రయ విక్రయాలు లాభసాటిగా సాగుతాయి.

# బాబాను దర్శించిన యోగులు



భగవాన్ బాబా పదకొండు మంది సాధకులను ఎంపిక చేసి, వారికి ప్రత్యేకమైన ఆశీస్సులతో పాటు, వారికి నిత్యము ఆహారం సమకూర్చే ఒక అక్షయపాత్రను ప్రసాదించి, హిమాలయాలలో బదరీనాథ్‌కు 25 మైళ్ళ దూరంలో వాయవ్యదిశలో నరనారాయణ పర్వతం మీద ఊర్వశీకుండ్ సమీపంలో ఒక నివాసయోగ్యమైన గుహలో తాపస జీవితం గడపమని పంపారు. భగవాన్ బాబా అప్పుడప్పుడు ఆ గుహ ఆశ్రమంలో ప్రత్యక్షమై వారికి సాధనలో వచ్చిన సంశయాలను నివృత్తి చేస్తూ ఉన్నారు. సుమారు ఐదువందలు లేక వేయి సంవత్సరాల ఆయుష్షు కలిగిన మహా సిద్ధపురుషులు అప్పుడప్పుడు ఈ నరనారాయణ గుహాశ్రమానికి వచ్చి వారితో బాబా గురించి సంభాషించి, అక్షయపాత్రలో బాబా సృష్టించిన ప్రసాదం స్వీకరించి వెళుతుండేవారు. అటువంటి సిద్ధపురుషులలో 1. కాక భుశుండి అవధూత 2. మరొక వేదాంత పరివ్రాజక సిద్ధ పురుషుడు 3. మహావతారబాబా 4. బాబా సుందరదాస్ 5. దేవరియా బాబా 6. భృగుబాబా వంటి వారు కొందరు భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి దివ్యత్వం గుర్తించిన మహానుభావులు. కాక భుశుండి అవధూత అనేది వీరి పేరు కాదు.

ఈ సిద్ధ పురుషుడు హిమాలయాలలో కాక భుశుండి పర్వతం మీద నివసిస్తున్నారని నరనారాయణ గుహలోని మన ఆశ్రమవాసులు వారిని అలా భావన చేశారు. వీరు మొదటిసారి నరనారాయణ గుహకు వచ్చినప్పుడు ఆశ్రమవాసులు 'అయ్యా! శివావతారమైన శ్రీ సత్యసాయినాథ భగవానుని గురించి మీ అభిప్రాయం తెలుసుకొనవచ్చునా?' అని అడిగారు. అప్పుడు ఆయన భగవద్గీత విభూతియోగంలోని

నమో విదుః సురగణాః ప్రభవం న మహర్షయః!
అహమాదిర్హి దేవానాం మహర్షీణాం చ సర్వశః!

అనే శ్లోకం చెప్పి కృష్ణుడు అర్జునునితో 'అర్జునా! నా అవతార రహస్యమును దేవతలు ఎఱుగరు. ఋషులూ ఎఱుగరు. కారణమేమంటే దేవతలు మరియు మహర్షులకు నేను కారణభూతుడను. ఆదికర్తను!' అన్నాడు. ఇలా చెప్తూ ఆ అవధూత 'దివ్యస్థితి కలిగి, మంత్ర సాక్షాత్కారము చేసుకునే మహర్షులు కూడా అవతారతత్వాన్ని గుర్తించలేనప్పుడు నావంటి సాధారణమైన వ్యక్తి వారిని ఎలా తెలుసుకోగలగుతాడు?" అని పలికారు. మరికొన్ని రోజులు గడిచాక ఒకసారి బాబావారి గురించి సంభాషణ వచ్చినప్పుడు కాక భుశుండి అవధూత 'అవతారమూర్తియైన భగవంతుని దర్శనం చేసుకొని వారి అనుగ్రహాన్ని పొందుతున్న మీరు అత్యంత అదృష్టవంతులు. కాని అవతారమూర్తి మమ్మల్ని దగ్గరకు రానీయటంలేదు.

ఇటువంటి స్థితిలో వారి ఆశీర్వాదం లభించటం మాకు అసాధ్యంగా ఉంది' అన్నారు.


ఈ సిద్ధపురుషుని మాటలనుబట్టి వీరు సాయినాథుణ్ణి అవతారమూర్తిగా స్వీకరించారని, వారి అనుగ్రహం కోసం తపన చెందుతున్నారని స్పష్టమవుతున్నది.

## సంకీర్తన

ఈ మహాపురుషుని పేరు అడిగే సాహసం ఆశ్రమవాసులెవ్వరూ చేయలేదు.

ఈ మహనీయుడు నరనారాయణ గుహకు వచ్చి ఆధ్యాత్మిక సంభాషణ చేస్తున్నప్పుడు బాబా పంపిన ఆశ్రమవాసులు వారితో మెల్లగా తాము సత్యసాయిబాబావారూ పంపగా వచ్చిన సాధకులమని, ఆ విశేషాలు వివరించి చెప్పినప్పుడు ఆ సిద్ధపురుషుడు వారితో 'అవును, శివుడు సత్యసాయిబాబా రూపంలో అవతారం దాల్చాడు! కాని ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే ఆయన మావంటి సిద్ధపురుషుల్ని దగ్గరకు రానీయటంలేదు' అన్నారు.ఈ మహనీయుని మాటల్లో కూడా వారు బాబాను పరమశివుని అవతారంగా అంగీ కరించినట్లు స్పష్టంగా తెలుస్తున్నది.

... సశేషం



బాబ్జి

**MISSING CERTIFICATE**

I BOJJA KRISHNA JESHWANTH S/o.B.V.Sai Sanyasi Rao, residing at D.No.20-144, Bharat Nagar, Prahaladapuram, Gopalapatnam, Visakhapatnam. Lost my 10th (CBSE) Mark Sheet Hall Ticket No: 4084783, while I was travelling by Motor Cycle 31-01-2020 Railway Station to Jagadamba Junction, Visakhapatnam, Andhra Pradesh. I tried my level to trace, but in vain. If anybody finds it Contact Ph No:

**7287818756**

### రేపు లెక్కలవానిపాలెంలో రామాలయంలో సీతారాముల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

చోడవరం : చోడవరం గోవాడ ప్రధాన రహదారి లెక్కలవాని పాలెం(లెక్కలవారి కళ్లాలు)వద్ద నూతనంగా నిర్మాణం చేపట్టిన రామాలయంలో సీతారాముల విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని ఈ నెల 6 శుక్రవారం(రేపు)అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. గురువారం సాయంత్రం హోమ పూజలు నిర్వహించి శుక్రవారం ఉదయం 9.30 గంటలకు స్వామి వారి విగ్రహ ప్రతిష్ట నిర్వహిస్తారు.

# నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్‌కు గోవాడ హైస్కూల్ నుంచి 5 గురు విద్యార్థులు ఎంపిక

చోడవరం : మండలంలోని గోవాడ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో చదువుతున్న 5గురు విద్యార్థినీ, విద్యార్థులు నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్ షిప్ టెస్ట్‌కు ఎంపికయ్యారు. 2019-20 విద్యా సంవత్సరంకుగాను ఎం.పూజిత, ఎ.వెంకటలక్ష్మి, వై.ప్రణతి, ఎస్ నజీరుద్దీన్, ఎ.గాయత్రి ఎంపికయ్యారు.ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వి.ఎం.విశ్వేశ్వరరావు, సీనియర్ ఉపాధ్యాయులు భగవాన్, క్లాస్ టీచర్ జి.వాసు, ఇతర ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.



స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థినులను అభినందిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులు

# కార్మికుడుకి కోరి ఆర్గానిక్స్ యాజమాన్యం నష్టపరిహారం

## కె.వి.ఆర్. ప్రసాద్‌రాజు చేతుల మీదుగా అందజేత



పరవాడ : జవహర్ లాల్ నెహ్రూ ఫార్మసిటిలో గల కోరిఅర్గానిక్స్ ప్రవేట్ లిమిటెడ్ లో డిసెంబర్ మూపైవతేది రెండువేల పదిహేడువ సంవత్సరములో ప్రమాదము జరిగిన సంగతి అందరికీ తెలిసిందే..ఈ ప్రమాదంలో శ్రీకాకుళము జిల్లాకు చెందిన టి.అదినారాయణ అనే కార్మికుడు గాయపడ్డాడు. ఈయనకు కంపెనీ యాజమాన్యం 9,38,000 రూపాయలు నష్టపరిహారమును అందజేసింది. ఈ నష్ట పరిహారమును బుధవారము అనకాపల్లి మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ కన్నూరు వెంకటరమణ మరియు అంధ్రప్రదేశ్ చాంబర్స్ బోర్డు వైస్ ప్రెసిడెంట్ ఎమ్ .ప్రసాద్ రాజు చేతులు మీదగా కార్మికుడుకి అందజేశారు.

# రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు ప్రశాంతి పాలిటెక్నిక్ విద్యార్థి

అచ్యుతాపురం : రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలకు స్థానిక ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాలకు చెందిన విద్యార్థి ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె శ్రీనువాసరావు బుధవారం తెలిపారు. తమ కళాశాలలో డిప్లొమా మెకానికల్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి జితేంద్ర జూనియర్ అండర్ - 59 కేజీల విభాగంలో యలమంచిలిలో జరిగిన తైక్వాండో పోటీలలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాడన్నారు.

ఈ సందర్భంగా జితేంద్రకు కళాశాల చైర్మన్ ధర్మిరెడ్డి ప్రసాద్ అభినందనలు తెలిపారు.



## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా

# మహిళలకు సిరి ధాన్యాలతో తయారు చేసిన వంటల పోటీలు



విశాఖసిటీ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం మాధవధార ఈస్ట్ పార్క్ ప్రాంగణంలో మహిళలకు మహిళా వాకర్స్ క్లబ్, మాధవధార వారి ఆధ్వర్యంలో సిరి ధాన్యాలతో తయారు చేసిన వంటల పోటీలు నిర్వహించారు. ఇందులో సుమారు 30 మంది మహిళలు ఎంతో శ్రద్ధతో తయారుచేసిన వంటకాలను తుమ్మపాల మహిళా క్లబ్, మరియు శారదా వేలి డెవెలప్మెంట్ కమిటీ సీఈఓ సి.డి.యు. పి.లత న్యాయ నిర్ణేతగా వ్యవహరించగ, ఆద్యంతం మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నట్లు చేశారు. పోటీలో పాల్గొన్న ప్రతి సభ్యురాలికి సిరిధాన్యల పేకెట్ ను ఉచితంగా అందించారు. విజేతలకు 7వ తేదీన జరుగబోవు మహిళా దినోత్సవం రోజున బహుమతులు అందచేస్తారు. కార్యక్రమంలో 101 గవర్నర్ పిల్లా అర్జునుడు, డిప్యూటీ గవర్నర్ ప్రమీల, గౌరవాధ్యక్షురాలు లలితారెడ్డి, అధ్యక్ష, కార్యదర్సులు ఇల్లూరి ఇందిరదేవి, డి.శిరీష, సహ కార్యదర్శి ప్రసన్న, కోశాధికారి శేషుమణి, జాలీ వాకర్ హిమబిందు, జిల్లా సమన్వయకర్త మాధవి, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

### వైయస్సార్ ప్రచార రథాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



గాజువాక : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు చేరువ అవ్వాలనే సంకల్పంతో బుధవారం గాజువాక టి ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్, శాసనసభ్యులు నివాసం వద్ద 52 వార్డు వైయస్సార్ సిపి నాయకులు చెల్లుబోయిన నాయుడు ఆధ్వర్యంలో వైయస్సార్ ప్రచారరథాన్ని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే నాగిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మీద గౌరవంతో తన సొంత నిధులతో తయారు చేయించిన ప్రచార రథాన్ని నా చేతుల మీదుగా ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని, అలాగే ఇంతటిమహత్తర కార్యానికి కారకులైన చెల్లుబోయిన నాయుడు కి ప్రత్యేక అభినందనలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో అండి బోయిన అప్పారావు, ఎం పరదేశి, బత్తిన నాగభూషణ్, తాత అబ్బాయి,రమణారావు తదితరులు పాల్గొన్నారు.

# నాదెండ్ల మనోహర్ దృష్టికి 56వ వార్డు సమస్యలు



పరవాడ : ఉత్తరాంధ్ర సమీక్షా సమావేశాలకు విశాఖపట్నం విచ్చేసిన జనసేన రాష్ట్ర వ్యవహారాల చైర్మన్ నాదెండ్ల మనోహర్ ను లంకెలపాలెం జన సైనికులు సర్వసిద్ధి సన్యాసి రాజు నోవెటల్ హెటల్ లో పుష్పగుచ్ఛము అందజేసి మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరము 56వవార్డులో గల స్థానిక సమస్యలను అయనకు వివరించారు.

### శ్రీ శ్రీ శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 9వ తేదీవరకు అష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలు

భీమునిపట్టణం. స్థానిక కృష్ణా కాలనీలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో నేటి నుండి 9వ తేదీ వరకు అష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించుచున్నట్లు ఆలయ సంక్షేమ సంఘం సభ్యులు చెప్పారు. స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ 5వ తేదీన ఉదయం ఆరాధన తో మొదలై 9వ తేదీ తీర్థ ప్రసాద గోష్ఠి పండిత సత్కారం తో ఉత్సవం పరిసమాప్తి అవుతుందని తెలిపారు. ఉత్సవం జరుగుతున్న 5రోజులు నారాయణ సేవ,అన్నప్రసాద వితరణ జరుగుతుందనీ అన్నారు. ఈ కార్యక్రమాలన్ని ఆలయ కమిటీ ప్రత్యక్ష పర్యవేక్షణలో, పి.రామానుజాచార్యస్వామి, ఆలయ ప్రధాన అర్చకులు జి.వి అప్పలాచార్యులు ఆధ్వర్యంలో జరుగుననీ తెలిపారు. భక్తులు అందరూఈ కార్యక్రమంలో పాల్గొనాలనీ చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి వారి ఆలయ సంక్షేమ సంఘం అధ్యక్షులు గాడు అప్పలనాయుడు, గౌరవ అధ్యక్షులు రేలంగి వెంకట అప్పలనర్సయ్య, ఉపాధ్యక్షులు కె.ముత్యాల రావు, ప్రధాన కార్యదర్శి జి.సన్యాసిరావు, కోశాధికారి ఆదిమూలం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో సామాజిక తనిఖీ ప్రజావేదిక



కొయ్యూరు : మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కి 2018 సంవత్సరం 2019 వరకు జరిగిన పనులపై ప్రజా వేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డుమ ఏపీ డి మల్లికార్జునరావు, ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 33 పంచాయతీ లో జరిగిన పనులపై ఆరా తీశారు. మండలంలో ముప్ఫై మూడు పంచాయతీలకు గాను 16 కోట్ల 26 లక్షల 47 వేల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. ముందుగా రత్నం పేట పంచాయతీ లో లో జరిగిన పనులపై ఆరా తీశారు. డీ ఆర్ పి లు ఆయా పంచాయతీల లో జరిగిన పనులను, అధికారులకు సమక్షంలో వివరించారు. కొన్ని పంచాయతీల్లో కొలతలు తేడాలు ఉన్నట్లు గుర్తించారు. వాటిని వెంటనే జియో ట్యాపింగ్ చేసి, ఫోటోలు తీసి, ఎంపీడీవో తో సంతకం చేయించుకొని తీసుకురావాలని, లేకపోతే విఆర్ పి లకు, కంప్యూటర్ ఆపరేటర్ లకు, టెక్నికల్ అసిస్టెంట్ లకు రికవరీ చేస్తామని పి డి మల్లికార్జున తెలిపారు. కొన్ని పంచాయతీలలో యం బుక్ లో రికార్డ్ చేయలేదని, డీ ఆర్ పి లు తెలిపారు. టెక్నికల్ అసిస్టెంట్ లకు మూడు నెలల పాటు శిక్షణ ఇచ్చి, ఏడు పుస్తకాలు ఇచ్చి వాటిలో ఉన్నటువంటి కొలతలను గుర్తించి, ఫీల్డ్ లో పనులపై , వెళ్లాలన్నారు. అయితే టీ ఏ లు పంచాయతీలకు వెళ్లకుండా కాలక్షేపం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే సామాజిక ప్రజా వేదిక కు అక్కడ అధికారులు తప్ప, అతి తక్కువ మంది నాయకులు మాత్రమే హాజరయ్యారు.. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారి ని ఉష, ఎస్ ఆర్ పి శ్రీనివాసరావు, ఏపీ డీ రవీంద్ర, ఎంపీడీవో మేరీ రోజ్, ఏపీవో కొండబాబు తో పాటు అన్ని పంచాయతీల వి ఆర్ పి లు, పలు శాఖల జేఈలు, ఫారెస్ట్ అధికారులు, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**IN THE HON'BLE COURT OF MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL CUM SC ST COURT; VISAKHAPATNAM**
**E.P. 275/2019; MVOP 590/2013**

**Between:-**
**Bajaj Allianz General Insurance Company Limited Visakhapatnam ...Decree Holder**
**And:**
**Raja Ramesh Balla And Another ...Judgement Debtor**
**To :-**
**J.DR-2**
**Balla Prasad,**
**S/o. B.Appa Rao,**
**D.No: 47-10-10, 1st Floor,**
**Rednam Regency,**
**Above Idea Show Room,**
**2nd Lane,**
**Dwaraka Nagar,**
**Visakhapatnam.**

**NOTICE**
**(UNDER ORDER 21 RULE 37 CPC)**

Please take notice that the Decree Holder has filed the above Execution petiton against you under order 21 Rule 37 CPC for arrest of you, and Hon'ble court order to notice to you, several times, through court and RP, but not served, and the Hon'ble court order to serve notice you through subsitute service i.e., by way paper publication in local daily news paper, so it is therefore you are required to appear on **30/03/2020,** either in person or through an advocate before the above Hon'ble court at **10.30 AM.** If you fail to appear on above date, the Hon'ble court will be decided against you in your absence.

(By the order of the Court)

**S.Balaji Nehru**
**Advocate**
**18/3/24, Gundalavari Street,**
**Vizianagaram.**

**IN THE HON'BLE COURT OF THE VII ADDL. SENIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM**
**I.A.19/2018 in O.S.725/2016**

**Between :**
**State Bank of India, S.M.E. Centre, Visakhapatnam, being rep. by its Manager … Petitioner/Plaintiff**
**And**
**Sai Priyanka M.P.S. & 10 others … Respondents/Defendants**

**NOTICE**

**To,**
**Proposed Respondents / Proposed Defendants :**
**R-12 : Kodi Anthony,** S/o.not known to the plaintiff, Hindu, aged 55 years, R/at D.No.12-52, Arilova, Visakhapatnam-40.
**R-13 : Kodi Leela,** D/o. Kodi Anthony, Hindu, aged 55 years, R/at D.No.12-52, Arilova, Visakhapatnam-40.
**R-14 : Pisini Appala Swamy,** S/o.not known to the plaintiff, Hindu, aged 74 years, R/at D.No.13-1251/1, Arilova, Visakhapatnam-40.
**R-15 : Pisini Prasanna Kumar,** S/o.P. Appala Swamjy, Hindu, aged 40 years, R/at D.No.13-1251/1, Arilova, Visakhapatnam-40.
**R-16 : Pisini Harika,** D/o. P.Appala Swamjy, Hindu, aged 40 years, R/at D.No.13-1251/1, Arilova, Visakhapatnam-40.

Please take notice that the above suit filed by the plaintiff Bank against all of you for recovery of suit amount of **Rs.3,45,208/-.** No.of times your summons in the above I.A. returned to the Hon'ble Court. Then the Hon'ble Court was pleased to ordered notice to you through this publication. Therefore you are hereby summoned to appear before the Hon'ble Court in person or through a Pleader duly instructed on **17-03-2020 at 10:30 A.M** if you failed to appear before the Hon'ble Court on that day the matter will be heard in your absence and necessary orders will be pronounced. Against all of you.

**B. JAYAVARDHAN,**
**Advocate & Notary**
**Visakhapatnam**
**Cell: 9440590258**

**IN THE HON'BLE COURT OF THE VII ADDL. SENIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM**
**O.S.57/2019**

**Between :**
**Canara Bank, SME Branch, Santhipuram, Akkayyapalem Visakhapatnam, Rep. by its Authorized Signatory Sri P. Girish ...Plaintiff-Bank**
**And**
**Kodi Lavanya ...Defendant**

**SUMMONS**

**To,**
**Defendant :**
**Smt.Kodi Lavanya,** W/o. Kodi Srinivasa Rao, R/at. D.No.9-101-23/1, Mangapuram Colony, Tara Maszid, Sivajipalem, Visakhapatnam-17.

Please take notice that the above named plaintiff-Bank has instituted the above suit against you for recovery of suit amount and with subsequent interest and costs, other relief's and the suit stands posted to **10-03-2020** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **10-03-2020 at 10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

**(By Order of the Hon'ble Court)**

**P. NAGINI,**
Advocate
Visakhapatnam.
**Cell : 9848521975**

**IN THE HON'BLE COURT OF THE VII ADDL. SENIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM**
**I.A.20/2018 in O.S.725/2016**

**Between :**
**State Bank of India, S.M.E. Centre, Visakhapatnam, being rep. by its Manager … Petitioner/Plaintiff**
**And**
**Sai Priyanka M.P.S. & 10 others … Respondents/Defendants**

**NOTICE**

**To,**
**Proposed Respondents / Proposed Defendants :**
**R-12 : Kodi Anthony,** S/o.not known to the plaintiff, Hindu, aged 55 years, R/at D.No.12-52, Arilova, Visakhapatnam-40.
**R-13 : Kodi Leela,** D/o. Kodi Anthony, Hindu, aged 55 years, R/at D.No.12-52, Arilova, Visakhapatnam-40.
**R-14 : Pisini Appala Swamy,** S/o.not known to the plaintiff, Hindu, aged 74 years, R/at D.No.13-1251/1, Arilova, Visakhapatnam-40.
**R-15 : Pisini Prasanna Kumar,** S/o.P. Appala Swamjy, Hindu, aged 40 years, R/at D.No.13-1251/1, Arilova, Visakhapatnam-40.
**R-16 : Pisini Harika,** D/o. P.Appala Swamjy, Hindu, aged 40 years, R/at D.No.13-1251/1, Arilova, Visakhapatnam-40.

Please take notice that the above suit filed by the plaintiff Bank against all of you for recovery of suit amount of **Rs.3,45,208/-** No.of times your summons in the above I.A. returned to the Hon'ble Court. Then the Hon'ble Court was pleased to ordered notice to you through this publication. Therefore you are hereby summoned to appear before the Hon'ble Court in person or through a Pleader duly instructed on **17-03-2020 at 10:30 A.M** if you failed to appear before the Hon'ble Court on that day the matter will be heard in your absence and necessary orders will be pronounced. Against all of you.

**B. JAYAVARDHAN,**
**Advocate & Notary**
**Visakhapatnam**
**Cell: 9440590258**

**IN THE HON'BLE COURT OF THE VII ADDL. SENIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM**
**I.A.21/2018 in O.S.725/2016**

**Between :**
**State Bank of India, S.M.E. Centre, Visakhapatnam, being rep. by its Manager … Petitioner/Plaintiff**
**And**
**Sai Priyanka M.P.S. & 10 others … Respondents/Defendants**

**NOTICE**

**To,**
**Proposed Respondents / Proposed Defendants :**
**R-12 : Kodi Anthony,** S/o.not known to the plaintiff, Hindu, aged 55 years, R/at D.No.12-52, Arilova, Visakhapatnam-40.
**R-13 : Kodi Leela,** D/o. Kodi Anthony, Hindu, aged 55 years, R/at D.No.12-52, Arilova, Visakhapatnam-40.
**R-14 : Pisini Appala Swamy,** S/o.not known to the plaintiff, Hindu, aged 74 years, R/at D.No.13-1251/1, Arilova, Visakhapatnam-40.
**R-15 : Pisini Prasanna Kumar,** S/o.P. Appala Swamjy, Hindu, aged 40 years, R/at D.No.13-1251/1, Arilova, Visakhapatnam-40.
**R-16 : Pisini Harika,** D/o. P.Appala Swamjy, Hindu, aged 40 years, R/at D.No.13-1251/1, Arilova, Visakhapatnam-40.

Please take notice that the above suit filed by the plaintiff Bank against all of you for recovery of suit amount of **Rs.3,45,208/-.** No.of times your summons in the above I.A. returned to the Hon'ble Court. Then the Hon'ble Court was pleased to ordered notice to you through this publication. Therefore you are hereby summoned to appear before the Hon'ble Court in person or through a Pleader duly instructed on **17-03-2020 at 10:30 A.M** if you failed to appear before the Hon'ble Court on that day the matter will be heard in your absence and necessary orders will be pronounced. Against all of you.

**B. JAYAVARDHAN,**
**Advocate & Notary**
**Visakhapatnam**
**Cell: 9440590258**

**IN THE HON'BLE COURT OF THE VII ADDL. SENIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM**
**I.A.22/2018 in O.S.725/2016**

**Between :**
**State Bank of India, S.M.E. Centre, Visakhapatnam, being rep. by its Manager … Petitioner/Plaintiff**
**And**
**Sai Priyanka M.P.S. & 10 others … Respondents/Defendants**

**NOTICE**

**To,**
**Proposed Respondents / Proposed Defendants :**
**R-12 : Kodi Anthony,** S/o.not known to the plaintiff, Hindu, aged 55 years, R/at D.No.12-52, Arilova, Visakhapatnam-40.
**R-13 : Kodi Leela,** D/o. Kodi Anthony, Hindu, aged 55 years, R/at D.No.12-52, Arilova, Visakhapatnam-40.
**R-14 : Pisini Appala Swamy,** S/o.not known to the plaintiff, Hindu, aged 74 years, R/at D.No.13-1251/1, Arilova, Visakhapatnam-40.
**R-15 : Pisini Prasanna Kumar,** S/o.P. Appala Swamjy, Hindu, aged 40 years, R/at D.No.13-1251/1, Arilova, Visakhapatnam-40.
**R-16 : Pisini Harika,** D/o. P.Appala Swamjy, Hindu, aged 40 years, R/at D.No.13-1251/1, Arilova, Visakhapatnam-40.

Please take notice that the above suit filed by the plaintiff Bank against all of you for recovery of suit amount of **Rs.3,45,208/-.** No.of times your summons in the above I.A. returned to the Hon'ble Court. Then the Hon'ble Court was pleased to ordered notice to you through this publication. Therefore you are hereby summoned to appear before the Hon'ble Court in person or through a Pleader duly instructed on **17-03-2020 at 10:30 A.M** if you failed to appear before the Hon'ble Court on that day the matter will be heard in your absence and necessary orders will be pronounced. Against all of you.

**B. JAYAVARDHAN,**
**Advocate & Notary**
**Visakhapatnam**
**Cell: 9440590258**

## మూడు నెలలు నిండిన ప్రతీ పశువుకు ఇనాఫ్ ట్యాగులు వేయించాలి

### గవరవరం పశువైద్యాధికారి టి.ప్రశాంత్ కుమార్



పశువులకు చికిత్స చేస్తున్న గవరవరం పశువైద్యాధికారి టి.ప్రశాంత్ కుమార్

చోడవరం : మూడు నెలలు నిండిన ప్రతి పశువుకు తప్పనిసరిగా ఇనాఫ్ ట్యాగులు వేయించాలని గవరవరం పశు వైద్యాధికారి టి.ప్రశాంత్ కుమార్ తెలిపారు. మండలంలోని గవరవరం గ్రామం నిరుజోగి కళ్లాల వద్ద బుధవారం పశు వైద్య శిభిరం నిర్వహించారు. సిద్ది ఫల రైతు ఉత్పత్తిదారుల కంపెనీ వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ పశు వైద్యశాఖ వారిచే జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని 42 పశువులకు ఫుట్ అండ్ మౌత్ వ్యాక్సిన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు ఇనాఫ్ ట్యాగులు వేయడం ద్వారా ప్రభుత్వం నుంచి వచ్చే లబ్ది పొందవచ్చున్నారు.

అలాగే పాడి పశువులకు భీమాను పొందవచ్చున్నారు. ప్రతి ఒక్కరు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సహాయకులు సాయి, మాధవి, సిద్ధి ఫల సి.ఈ.వో శ్రీనివాస రావు, డైరెక్టర్ ఎన్.ఎస్.నాయుడు, లీలా,సుఫలా జాగృతి సి.ఈ.వో సుబ్రమణ్యం,ఎఫ్.పి.వో రైతు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సమేతంగా అప్పన్నను దర్శించుకున్న

### పరిటాల సునీత మరియు శ్రీరామ్



సింహాచలం : సింహగిరి పై వేంచేసి ఉన్న శ్రీ సింహాద్రి అప్పన్న ను బుధవారం టీడీపీ ఎమ్మెల్యే పరటాల సునీత మరియు కుమారుడు మాజీ ఎమ్మెల్యే పరిటాల శ్రీరామ్ కుటుంబ సమేతంగా స్వామినిదర్శించుకున్నారు సింహగిరికి చేరుకున్న వీరికి ఆలయ అధికారులు మేళ తాళాలు మంగళవాయిద్యాల నడుమ ఘనస్వాగతం పలకగా, అర్చక స్వాములు పూర్ణ కుంభంతో ఆహ్వానం పలికారు. తొలుత కప్పస్థంభం ఆలింగనం చేసుకోగా స్వామివారికి తమగోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేయించారు. దర్శనాంతరం వేద పండితులు ఆశీర్వచనం పలికారు. అలయ అధికారులుస్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్ధప్రసాదలు అందజేశారు.

## ఎక్సైజ్ అధికారుల దాడులు




భీమునిపట్టణం : ఉన్నత ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ అధికారుల ఆదేశాల మేరకు భీమిలి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో దాడులు నిర్వహించినట్లు ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్ వి. రవికుమార్ చెప్పారు. భీముని పట్టణం మండలం, అమనాం గ్రామంలో దాడులు నిర్వహించగా చొక్కా చిట్టిబాబు73 (180 మి.లీ) మద్యం సీసాలతో, అదేవిధంగా అమనాం జీరు పేట గ్రామంలో దాడులు నిర్వహించగా 47 (180మి.లీ) మద్యం సీసాలతో పట్టబడినట్లు ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్ వి.రవికుమార్ చెప్పారు. వారిని భీమిలి కోర్టు నందు హాజరు పరచగా రిమాండ్ విధించినట్లు తెలిపారు.ఈ దాడులలో సబ్ ఇన్ స్పెక్టర్ జి.వి రమణ, అమనాం మహిళా పోలీస్ వై.ఆశాలత, గ్రామ వాలంటీర్ ఎ.మణి, ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### కార్మిక రాజ్య బీమా సంస్థ (ఇఎస్ఐసి) 68వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని

## మెడికల్ ఎవేర్‌నెస్ క్యాంప్




పెద్దాపురం : కార్మిక రాజ్య బీమా సంస్థ (ఇఎస్ఐసి) 68వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఇఎస్ఐసి పక్షోత్సవాలలో భాగంగా బుధవారం స్థానిక అపర్ణ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్, పెద్దాపురం నందు మెడికల్ ఎవేర్‌నెస్ క్యాంప్ నిర్వహించారు. ఎవేర్‌నెస్ క్యాంప్‌లో భాగంగా, ఇఎస్ఐ ద్వారా లభించే వైద్య మరియు ధన ప్రయోజనాల గురించి వివరించారు. ఇఎస్ఐ ప్రీమియంను 6.5% (కార్మికుడు-1.75%. యాజమాన్యం-4.75%) నుండి 4% (కార్మికుడు-0.75%, యాజమాన్యం-3.25%)కు తగ్గించడం మరియు జిల్లాల వారీగా జిల్లా మొత్తంను ఇఎస్ఐ పరిధిలోనికి తీసుకురావడం ద్వారా జిల్లాలో గల మొత్తం కంపెనీ/సంస్థలను, కార్మికులను ఇఎస్ఐ ప్రయోజనాల పరిధిలోనికి తేవడం వలన, అనేక మారుమూల ప్రాంతాలకు ఇఎస్ఐ ప్రయోజనాలు విస్తరించాయన్నారు. అతి తక్కువ ప్రీమియంతో అత్యున్నతమైన వైద్య, ధన ప్రయోజనాలను అందిస్తున్న ఇఎస్ఐను కార్మికులు మరియు కుటుంబ సభ్యులు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫాక్టరీస్ కెకెడి-1, వి.సురేష్, కెకెడి-2 కె.రాంబాబు, జి.స్వాతి, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ ఎ.శ్రీనివాసరావు, రాంబాబు, ఇఎస్ఐసి ప్రతినిధులు, ఇఎస్ఐసి నుంచి 11 మంది డాక్టర్లు, 12మంది సాంకేతిక సిబ్బంది, అపర్ణ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు. సాయంత్రం 4గంటల వరకు కొనసాగిన కార్యక్రమంలో దాదాపు 650 మంది కార్మికులు అపర్ణ, లలిత ఎంటర్‌ప్రైజెస్, వాణి సీఫుడ్స్ తదితర కంపెనీల నుండి వచ్చి, శిబిరంలో పాల్గొని లబ్ధి పొందారు.

## అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 6న స్కిల్ కనెక్టివ్ డ్రైవ్

భీమునిపట్టణం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలోఉపాధి కల్పనలో భాగంగా ఈనెల 6వ తేదీన చెరుకుపల్లి అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో స్కిల్ కనెక్ట్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.ఎన్.వి గణేష్ ,ఫార్మసీ ప్రిన్సిపాల్ రాజు లు ప్రకటనలో తెలిపారు. 10,ఇంటర్,డిప్లొమా, ఐటిఐ, బి.టెక్ 2013-18లో పాసై ఉండాలనీ,అదేవిధంగా బి.ఎస్సీ,బి.కాం,బి.ఎ,బి.ఫారమ్,ఎం.ఎస్సీ (కెమిస్ట్రీ)లలో ఉత్తీర్ణులైన 20 నుంచి28 ఏళ్ళలోపు గల అర్హత ఉన్న యువతీ యువకులు హాజరుకావాలని చెప్పారు.

ఈ డ్రైవ్ ను హెటిరో డ్రగ్స్ ఫార్మా కంపెనీ,ఐడిఎ ఆటోమేషన్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలు నిర్వహించుచున్నట్లు చెప్పారు. ఈ డ్రైవ్ కు హాజరుకాగోరు వారు డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు.ఎపిఎస్ఎస్‌డిసి. ఇన్ తప్పనిసరిగా నమోదు చేసుకుని,రిఫరెన్స్ నెంబర్ తో పాటు ఒక రెజ్యూం విద్యార్హత సర్టిఫికెట్ లు ఒరిజినల్, జెరాక్స్,ఒక పాస్ పోర్ట్ సైజు ఫొటోతో ఈనెల 6న ఉదయం 9గంటలకు అవంతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ కాలేజ్ నందు హాజరుకావాలని ఆయన అన్నారు.

మరిన్ని వివరాలకు టోల్ ఫ్రీ నంబర్ 18004252422, 80 99461303,7995691295 నంబర్లు ను సంప్రదించాలనీ ఆప్రకటనలో తెలిపారు.

### స్వచ్ఛ భారత్ ను సాకారం చేయడంలో

## యువత కీలక పాత్ర పోషించాలి



గాజువాక : స్వచ్ఛ భారత్ ను సాకారం చేయడంలో యువత కీలక పాత్ర పోషించాలని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారిని ఇ. పి. ఎస్. భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. నగరంలో పూర్ణ మార్కెట్ లో నిర్వహించిన మెగా స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ కళాశాలకు చెందిన వలంటీర్లు ను బుధవారం ఆమె అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వచ్ఛమైన పరిసరాలను ఏర్పర్చుకోవడం మనందరి భాద్యత అని అన్నారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి, పర్యాటక అభివృద్ధి కి ఆహ్లాదకర వాతావరణం, సుందర పరిసరాలకు, కాలుష్య నివారణకు స్వచ్ఛ భారత్ ను అందరూ అమలు చేయాలని కోరారు. అనంతరం వలంటీర్లు కు ప్రశంసా పత్రాలను అందించి, అభినందించారు. ఈ కార్యక్రమంలోసెయింట్ జోషేప్, ఆదిత్య,ఏ వి ఎన్,పైడా, కృష్ణా, సమతా, వి.ఎం.సి. కళాశాల ప్రోగ్రాం అధికారులు, వలంటీర్లు, జాతీయ సేవ పథకం కోఆర్డినేటర్ డాక్టర్.ఎస్ హరనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## నూకాంభికా జాతరకు విస్తృత ఏర్పాట్లు



అనకాపల్లి : ఉత్తరాంధ్ర ఇలవేల్పు నూకాంబికా అమ్మ వారి జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవాలయ అధి కారులు తగు చర్యలు తీసుకోవాలని అనకాపల్లి శాసన సభ్యులు గుడివాడ అమర్‌నాధ్ అన్నారు. బుధవారం ఆలయ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా వివిధ పాటలకు చెందిన బకాయిలు 58 లక్షల రూపాయులు అమ్మవారికి చెల్లించాల్సి ఉందన్నారు. ఆ బకాయిలు వెంటనే చెల్లించాలని, లేని పక్షంలో వారందరిపై క్రిమినల్ కేసులు పెట్టాలని అధికారులు ఆదేశించారు. గత టీడీపీ ప్రభుత్వం హాయంలో అప్పటి సిఎం చంద్రబాబు ఆయన కుమారుడు లోకేష్ ఆలయానికి విచ్చేసి ఆలయ అభివృద్ధికి పదిహేను కోట్లు రూపాయలు నిధులు మంజూరు చేస్తామని ప్రగడ్బాలు పలికి భక్తులను మోసం చేసారన్నారు. ఒక్క రూపాయకూడా నిధులు మంజూరు చేయలేదన్నారు. అలాగే రైల్వే స్టేషన్ అమ్మవారి ఫోటో ఏర్పాటు చేసేందుకు రైల్వే అధికారులతో మాట్లాడడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో అన్నపూర్ణ, వైసీపీ నాయకులు దాడి జయవీర్, దాడి రత్నాకర్, మందపాటి జానకిరామరాజు, దంతూలూరి దిలీప్, సూరిశెట్టి రమణ అప్పారావు, గొర్లి సూరిబాబు, పలకా రాము, పలకా రవి, ఆళ్ల నాగేశ్వరరావు, కర్రి శివన్నారాయణ, దాడి నారాయణరావు, మలసాల కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లూర్ధుమాత యాత్ర మహోత్సవం

### ప్రత్యేకంగా అలంకరించిన్న మెరీమాత రథం



యానాం : కేంద్ర పాలిత ప్రాంత మైన యానాం లో శతాబ్దాల చరిత్ర కలిగిన రోమన్ కేథలిక్ చర్చి అవరణలోని బుధవారం లూర్దుమాత యాత్ర మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు . ఈసందర్భంగా మంత్రి మల్లాడి కృష్ణా రావు సతీమణి ఉదయ లక్ష్మీ ప్రత్యేక పార్థనలు నిర్వహించారు.ఈ ఉత్సవాలను పురస్కరించుకుని గతనెల 24వ తేదీ సోమవారం నుంచి 9 రోజులపాటు నవ దిన ప్రార్థనా కార్యక్రమాలు ని ర్వహించడం జరిగింది . అనాతికాలం నుంచి సర్వమత సౌభ్రాతృత్వానికి ప్రతీకగా ఈ వేడుక నిలుస్తుంది . ఈ ఆలయం మరో ప్రత్యేకత సంతరించుకుంది . క్రైస్తవులే కాకుండా యానాం పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు కులమతాలకు అతీతంగా వచ్చి ప్రార్ధనలు చేసి కొవ్వొత్తులను వెలిగించడం ఆనవాయితీగా వస్తుంది . గత తొమ్మిది రోజులుగా సాయంత్రం 6 గంటల నుంచి ఒక ప్రత్యేక అంశంపై పలు చర్చ్ పాదర్లు ప్రసంగించారు . అలాగే ప్రతి సంవత్సరం మార్చి మొదటి బుదవారం రోజున లూర్ధుమాత యాత్ర మహోత్సవం నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుంది . ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా ఎంతో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నటు చర్చ్ ఫాదర్ లూకోస్ కాలిక్కట్ తెలిపారు . బుధవారం ఉదయం 11 గంటల నుండి విశాఖ అగ్రపీఠాదిపతి ఫాదర్ ఎస్ . శౌరి బాబుచ వర్గీస్ చారపత్ ఇతర గురువులచే సమిష్టి దివ్య పూజాబలి నిర్వహించనున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు ప్రార్ధనలు ప్రత్యేకంగా అలంకరించిన వాహ నంపై లూర్ధుమాతను ప్రతిష్ఠించి ప్రార్ధనలు చేశారు . అలాగే రాత్రి 7 . 30కు లూర్దుమాత తేరుతో పుర్రపదక్షణ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు సతీమణి ఉదయ లక్ష్మీ పాల్గొని ప్రత్యేక పూజలు , ప్రార్థనలు చేశారు. ఇందుకు సం బందించిన అన్ని ఏర్పాటును పూర్తి చేస్తున్నారు. పుర్రపదక్షణ అనంతరం బాణాసంచా కాల్పులు నిర్వహించడం జరిగింది. ఈ ఉత్సవాలకు మదుసూరి వరహాలరాజు పర్వదిన కార్యక్రమానికి ప్రేమ విందు ఏర్పాటు చేసారు. అలాగే శేరు సూర్యనారాయణ జ్ఞాపకార్థం వారి కుమారుడు శేరు మురళీ దేవాలయ ముఖద్వార ఆలంకరణను చేపట్టారు. బడుగు రాయప్ప , పాలీనమ్మల జాపకార్థం వారికటుంబ సభ్యులు తేరు అలంకరణ కార్యక్రమాన్ని , మట్టా అమ్మిరాజు సతీమణి చైరవశాంతం జ్ఞాపకార్థం సౌండ్ సిస్టమ్ ను ఏర్పాటుచేస్తు న్నారు . లూర్ధుమాత మహోత్సవ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు సహకరించిన దాతలకు ఆర్ సీచర్స్ తరపున అభినందనలు తెలిపారు.



## రఘు కాలేజీలో జాతీయ సేవాపథకం




భీమునిపట్న ం: భీమిలి మండల దాకమర్రి గ్రామం లో ఉన్న రఘు ఇంజనీరింగ్ కాలేజీలో జాతీయ సేవా పథకం ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కామేశ్వర రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల పది వరకు స్పెషల్ క్యాంపు నిర్వహిస్తున్నామని అన్నారు. ఇటువంటి క్యాంపులు గ్రామాలలో చైతన్య కేంద్రం గా నిలుస్తున్నదనీ ఇవి గ్రామస్తులకు ఎంతగానో ఉపయోగపడు తున్నాయని చెప్పారు. ఈ వారం రోజులలో గ్రామస్తులకు పరిశుభ్రత స్వచ్ఛభారత్ నీటిని సద్వినియోగం చేయడం, దోమల నివారణ నీటి గుంతల ప్రాముఖ్యత మరియు ఎన్నో విషయములు అవ గాహన కార్యక్రమాలు నిర్వహించబడతాయనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ బి ఎస్ వి రెడ్డి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహా వైకుంఠనారాయణ యాగ నిర్వహణకు రూ.1,51,000/- విరాళం



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం వారి ఆద్వర్యంలో సత్యదేవుని సన్నిధి నందు 11.03.2020 నుండి 19.3.2020 వరకు జరగనున్న చతుర్వేద హవనసహిత పంచాయతన పూర్వక త్రిపాద్విభూతి మహావైకుంఠనారాయణ యాగం నిర్వహించుటకు గాను హైదరాబాదు కు చెందిన సప్తగిరి కనస్ట్రక్షన్స్ అధినేత చలువాది.రవీంద్ర రూ.1,51,000/- విరాళమును సూపరింటెండెంట్ కృష్ణారావు కు అందజేశారు.ఈ కార్యక్రమంలో ముత్య.సత్య నారాయణ,నాగాభట్ల.రవి తదితరులు పాల్గొన్నారు.



శ్రీ శ్రీ శ్రీ యల్లమ్మ అమ్మవారి జాతర మహోత్సవం సందర్భంగా ఈరోజు జగదాంబ జంక్షన్,యల్లమ్మ తోట వద్ద అమ్మవారి గుడిలో వైసీపీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ పూజా కార్యక్రమం లో పాల్గొని, తీర్థ ప్రసాధములు స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ పెద్దలు ముఖ్య నాయకులు తో పాటు అప్పలరాజు, శివ, శ్రీను, కిరణ్,బాయిన సునీల్, బోండా శ్రీను, ప్రేమ్ కిరణ్, ప్రసాద్, మరియు వార్డ్ వైసీపీ అధ్యక్షుడు నాగరాజు, పీతల వాసు పాల్గొన్నారు.

## విశాఖ ఎంపీ ఎంవివి సత్యనారాయణ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానం



న్యూఢిల్లీ: విశాఖ ఎంపీ ఎంవివి సత్యనారాయణ లిఖిత పూర్వకంగా అడిగిన ప్రశ్నకు సోషల్ జస్టిస్ మరియు ఎంపవర్మెంట్ కేంద్ర మంత్రి వర్యులు లిఖితపూర్వకంగా బుధవారం సమాధానము ఇచ్చారు. నేషనల్ బ్యాక్వర్డ్ క్లాసెస్ ఫైనాన్స్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కింద ఏ సెక్టార్లు ఆర్థిక స్వావలంబనకి సంబంధించి లబ్ధి పొందడంతో పాటు, ఏయే ప్రాజెక్టుల కింద అందులో అర్హులకు లోన్లను మంజూరు చేస్తున్నారు అని ప్రశ్నించారు. దీనికి స్పందించిన ఆ శాఖ కేంద్ర మంత్రి క్రిషన్ పాల్ గుర్జార్ లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. ఎన్ బి సి ఎఫ్ డిసి కింద వెనుకబడ్డ తరగతులకు చెంది మూడు లక్షల లోపు ఆదాయం ఉన్నటువంటి వారికి తోడ్పాటు నిస్తున్నామన్నారు.స్వీయ ఆధారిత ఉద్యోగ కల్పన అవకాశాలు మరియురాష్ట్ర ప్రభుత్వాల చేత నామినేట్ చేయబడ్డ చాలెంజింగ్ ఏజెన్సీలు ద్వారా నడుపబడుతున్న ఆయా విద్యాసంబంధిత అవకాశాలపై దృష్టి సారిస్తుందని పేర్కొన్నారు. అలాగే మైక్రో ఫైనాన్స్ స్కీములను పలు రాష్ట్రాల్లో నిర్దేశిత సెక్టార్లలో అమలు చేస్తున్నామని అన్నారు.అగ్రికల్చర్ మరియు అలైడ్ యాక్టివిటీస్ స్మాల్ బిజినెస్ ట్రెడిషనల్ ఆక్యుపేషన్ ,ట్రాన్స్పోర్ట్ సెక్టార్ అలాగే టెక్నికల్ మరియు ప్రొఫెషనల్ కోర్సులు లలో చేరనున్న ఆయా తరగతుల వారికి తోడ్పాటుని అందిస్తున్నామన్నారు.

## ఈవిఎమ్ గొడౌను సందర్శించిన కలెక్టర్ డి.మురళీధర్ రెడ్డి



కాకినాడ: జాతీయ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు బుధవారం కాకినాడలో వున్న ఈవిఎమ్ గొడౌను జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి పరిశీలించి,గొడౌను దగ్గర వున్న సెక్యూరిటి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి నెల ఈవియమ్ గొడౌన్ను పరిశీలించి వివరాలు జాతీయ ఎలక్షన్ సంఘానికి పంపించడం జరుగుతుందని కలక్టర్ తెలిపారు .అదేవిధంగా కాకినాడ అగ్నిమాపక అధికారిని ఈవిఎం గొడౌను వద్ద అన్ని సక్రమంగా ఉండే విధంగా చూడాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సిహెచ్.సత్తిబాబు కాకినాడ అర్బన్ తహాసిల్దార్ వైహెచ్ ఎస్.సతీష్ , కలెక్టరేట్ ఎలక్షన్ డిటి ఎమ్.జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సేవలో రైల్వే

**- సమానత్వాన్ని చాటుతున్న ఉద్యోగులు**

**- తొలిసారిగా ఫలించిన పిఆర్వో వ్యూహం**

కాకినాడ : సమాజంలో సగ భాగంగా ఉన్న మహిళా ప్రయాణికుల పట్ల మహిళా ఉద్యోగుల పట్ల సమానత్వాన్ని చాటుతూ రైల్వే శాఖ కొత్త విధానానికి శ్రీకారం చుట్టింది. దక్షిణమధ్య రైల్వే విజయవాడ డివిజన్ పబ్లిక్ రిలేషన్ అధికారి నస్రత్ ఎం.మంద్రూప్కర్ తొలిసారిగా రూపొందించిన వ్యూహం ఫలించింది. మహిళా ఉద్యోగులకు, వృద్ధులకు, ప్రయాణికులకు పలు విభాగాల రైల్వే ఉద్యోగులు సమానత్వాన్ని చాటుతూ ప్రత్యేకంగా ప్రచారాన్ని నిర్వహించడమే కాక, వారికి సహాయంగా చేయూతనిస్తున్నారు. ఈ మేరకు సాక్షాత్తూ రైల్వే డివిజనల్ మేనేజర్ పి.శ్రీనివాస్ పిఆర్వో చూపిన ప్రత్యేక దృష్టిపై ప్రశంసల జల్లు కురిపించడమే కాక, రైల్వేలో పనిచేస్తున్న మహిళా కార్మికులు తమకు నిజమైన ఆస్తిగా ఆయన పేర్కొన్నారు. విజయవాడ నుంచి శ్రీకాకుళం వరకూ వివిధ స్టేషన్లలో ఇటువంటి సేవా కార్యక్రమాలతో ఈ నెల 10వ తేదీ వరకూ ప్రత్యేక సేవా ప్రచారాన్ని రైల్వే ఉద్యోగులు నిర్వహిస్తున్నారు.

**జిల్లాలో నేడు రేపు ఉరుములు, మెరుపులు**

విశాఖపట్నం: జిల్లాలోని నేడు, రేపు ఒకటి రెండు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు ఉండవచ్చునని వాతావరణ శాఖ వెల్లడించింది. ఆయా ప్రాంతాల్లో పిడుగులు పడొచ్చని హెచ్చరించింది.

## జిల్లా పరిషత్ హైస్కూల్ నందు శ్రీ ఆదికవి నన్నయ్య స్మారక శతక పద్య పఠన పోటీలు



అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల నందు పెనుగొండ లోవరాజు చారిటబుల్ ట్రస్ట్ వారు గతంలో ఎన్నో సేవా కార్యక్రమాలు ద్వారా బట్టలు, జోళ్ళు, పుస్తకములు, బ్యాగులు, నగదు పంపిణీ చేసారు.అదేవిధంగా ఆ ట్రస్ట్ లోని ముఖ్యమైన సభ్యులు ముదిగొండ.సారది ఒక వినూత్నమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అదే అన్నవరం కొత్తపల్లి, బెండపూడి పాఠశాలలు లోని 15మంది విద్యార్థుల మద్య ఆదికవి నన్నయ్య స్మారక శతక పద్య పఠన పోటీ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రతీ విద్యార్థి వేమన, కుమార, సుమతీ శతకాలు నుండి ఒక పద్యం దాని యొక్క భావము,ఆ పద్యము నేటి సమాజానికి ఏవిధంగా ఉపయోగపడుతుందో తెలియజేసిన విద్యార్థులకు ప్రథమ,ద్వితీయ బహుమతులుగా గెలుపొందిన విద్యార్థులకు ఒక విలువైన పుస్తకమును,మెరిట్ సర్టిఫికేట్ ను బహుమతిగా శారద చేతుల మీదుగా బహుకరించారు.ఈ నన్నయ్య స్మారక శతక పద్యము పోటీలలో న్యాయ నిర్ణేతలుగా రాయప్రోలు శాస్త్రి, పిఎస్ఎన్ మాష్టారు, కందర్ప మూర్తి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని రవి మాష్టారు, ప్రధానోపాధ్యాయుడు రెడ్డి సంయుక్తంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ముదిగొండ సారధి, పెనుగొండ. లోవరాజు, కనక మహాలక్ష్మి, శైలేంద్ర, భారతి, నాగే శ్వరరావు, లక్ష్మి. శారద తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మాలో జాతీయ భద్రతా దినోత్సవం ర్యాలీ




పరవాడ:జవహర్ లాల్ నెహ్రు ఫార్మసిటిలో బుధవారము ఎమ్ ఎ యస్ అర్ ఎమ్ వారి అద్వర్యంలో జాతీయ భద్రతాదినోత్సవ వేడుకులు ఘనంగా జరిగాయి.ఫార్మకంపెనీలో గల పరిశ్రమలు సుమారు 400మంది ప్రతినిదిలు యస్ ఇ జడ్ గేటు నుండి ఎమ్ ఎ యస్ అర్ ఎమ్ కార్యలయం వరకు ర్యాలీ నిర్వహించారు.ఈసందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జాయింట్ చీఫ్ ఇన్స్ పైక్టరీ అఫ్ ప్యాక్టీరీస్ అదికారి శివశంకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అనంతరము అయన మాట్లడుతూ ప్రతిఒక్కరూ భద్రతా ప్రమాణాలు పాటించాలనీ అన్నారు. ఉద్యోగులు మరియు సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు.భద్రతపై నిర్వహించిన పోటీల్లో గెలిపొందిన విజేతలుకు బహుమతులును అందజేసారు. ఈకార్యక్రమ ంలో డిప్యూటిచీఫ్ ఇన్స్ పైక్టర్ అఫ్ ప్యాక్టీరీస్ ప్రసాద్ ,సియాంక్ పరిశ్రమ డైరక్టర్ జెట్టి సుబ్బారావు,వర్డంట్ లైఫ్ సైన్స్ డైరక్టర్ శివరామ్ ప్రసాద్ ,లారస్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ యస్ యస్ రావు,ఎమ్ ఎ యస్ అర్ ఎమ్ సభ్యులు తథితర్లు పాల్గొన్నారు.

## పేటీఎం ఉద్యోగికి కరోనా పాజిటివ్

న్యూఢిల్లీ : పేటీఎం ఉద్యోగికి కరోనా వైరస్ సోకినట్టు ఆ సంస్థ బుధవారం వెల్లడించింది. గురుగ్రామ్‌లో పనిచేస్తున్న ఓ ఉద్యోగికి కరోనా పాజిటివ్‌గా తెలిందని వెల్లడించింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. ఆ ఉద్యోగి ఇటీవలే ఇటలీ నుంచి తిరిగివచ్చినట్టు వెల్లడించింది. కరోనా సోకిన వ్యక్తి టీమ్ మెట్స్ వైద్య పరీక్షలు చేయించుకోవాలని కోరింది. అలాగే గురుగ్రామ్ యూనిట్‌ను శుభ్రపరిచేవరకు ఉద్యోగులు ఇంటి నుంచే పనిచేయాలని సూచించింది. ఇది తమ రోజువారి కార్యాకలాపాలపై ఎటువంటి ప్రభావం చూపబోదని పేటీఎమ్ స్పోక్స్‌పర్సన్ ఒకరు తెలిపారు.

# ఘనంగా గ్రామదేవత పరదేశమ్మ అనుపు మహోత్సవం

## ఉత్సాహంగా గుర్రాల పరుగుపందెం పోటీలు .. విజేతలకు బహుమతి ప్రదానం





సబ్బవరం : సబ్బవరం మండలంలోని తవ్వవానిపాలెం గ్రామంలో గ్రామ ఆరాధ్యదైవమైన, భక్తులు అడిగిన కోరికలు తీర్చే కల్పవల్లిగా వెదజల్లుతున్న పరదేశమ్మ జాతర అనుపు మహోత్సవం మంగళవారం అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా జరిగింది . ఈ జాతర సందర్భంగా వైసీపీ నేత, ప్రముఖ పారిశ్రామికవేత్త బోకం శ్రీనివాసరావు ఆర్థిక సహాయంతో నిర్వహించిన జిల్లా స్థాయి వివిద రకాల క్రీడా పోటీలకు అనూహ్య స్పందన లభించింది ఈ క్రీడా పోటీలు బోకం శ్రీనివాసరావు యూత్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు .అందులో భాగంగా అనుపు మహోత్సవం సందర్భంగా జరిగిన గుర్రం పరుగు పందెం పోటీలను నిర్వహించారు. పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజ్ , వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి ,లక్ష్మి ఎంటర్‌ప్రైజెస్ కంపెనీ అధినేత చొక్కాకుల వెంకట్రావు ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజు గుర్రం పరుగు పందెం పోటీలను రెబ్బను కట్ చేసి లాంఛనంగా జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అదీప్ రాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో జాతర సందర్భంగా వివిద రకాల క్రీడా పోటీలను ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమన్నారు , ప్రముఖ పారిశ్రామికవేత్త బోకం శ్రీనివాసరావు తన సొంత నిధులతో తవ్వవానిపాలెం గ్రామానికి అనేక రకాల సేవలు అందిస్తున్నారని అన్నారు అంతేకాకుండా జిల్లాలో ఎక్కడా లేని విధంగా గ్రామీణ ప్రాంతంలో గ్రామ దేవత పండగ ఫిబ్రవరి 24 నుంచి 3వ తేదీ వరకు భారీ ఎత్తున క్రీడలు ప్రోత్సహించినందుకు ఆయన అభినందించారు జిల్లా నలుమూలల నుంచి 24 గుర్రాలు పాల్గొనగా , ఈ గుర్రం పరుగు పందెం పోటీలను చూసేందుకు భారీ ఎత్తున జనం హాజరయ్యారు . ఈ పోటీలలో విశాఖకు చెందిన బ్లాకీ గుర్రం ప్రథమ స్థానంలో నిలిచింది, ద్వితీయ స్థానంలో సుమంత్ గుర్రం ( విశాఖ ) , తృతీయ స్థానం సురేంద్ర గుర్రం ( గవరవరం) , నాలుగో స్థానంలో గోపాలపట్నం చెందిన దేవా గుర్రం, 5వ స్థానంలో బ్యాంకు రమేష్ ( గుల్లేపల్లి) గుర్రాలు గెలుపొందాయని కమిటీ వారు ప్రకటించారు. గెలుపొందిన విజేతలకు నగదు బహుమతి ముఖ్య అతిథులు చేతుల మీదగా అందజేశారు ,మంగళవారం పరదేశమ్మ అనుపు మహోత్సవం సందర్భంగా ఉదయం 6 గంటల నుండి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అత్యధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పసుపు కుంకుమ చీరలు, తమ మొక్కలను చెల్లించుకున్నారు గుడి వద్ద శ్రీనివాస్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో ప్రసాదాలు , మజ్జిగ ప్యాకెట్లు,, వాటర్ ప్యాకెట్లు ఉచితంగా పంపిణీ చేశారు . సాయంత్రం అమ్మవారి ఘటాలు తో పురవీధుల్లో భారీ ఊరేగింపు తో అనుపమ మహోత్సవం జరిగింది రాత్రి 9గంటల నుండి ఎమ్మెల్యే ఈవెంట్స్ ఎమ్ కే ఎల్ సౌండ్స్ వారి ఆధ్వర్యంలో డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో ఈటీవీ, జబర్దస్త్ టీం సినీ కళాకారులు చే సంస్కృత కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ బోకం అప్పలనాయుడు , చొక్కాకుల గోవిందా, బోకం బాలు ,బోకం కాసుబాబు జిల్లా బీసీ సెల్ అధ్యక్షులుకోటాన రాము బైలపూడి జయరాం, తుంపాల అప్పారావు మాజీ ఎంపీపీ సబ్బవరపు ముత్యాలనాయుడు , మాజీ ఆర్ఇసిఎస్ డైరెక్టర్ సబ్బవరపు నారాయణమూర్తి , గొర్లి ఉమామహేశ్వరరావు , గొర్లి అచ్చెన్నాయుడు, కర్రీ బాబు , పల్ల కృష్ణ , బొడ్డేటి మహాలక్ష్మి నాయుడు సబ్బవరపు నాగభూషణం శరగడం రాము, అప్పలనాయుడు, గొర్లి అప్పారావు బి. పద్మ,శ్రీనివాసరావు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# 6వ తేదీన గోవింద ద్వాదశి

ఉదయం గం. 8.30 నుంచి రాజశ్యామలా అమ్మవారికి ప్రత్యేక పూజలు

పీఠ ప్రాంగణంలో గోవింద ద్వాదశి ప్రత్యేక అభిషేకాలు

శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతి, స్వాత్మానందేంద్ర సరస్వతి



పెందుర్తి: విశాఖ శ్రీ శారదపీఠంలో పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ స్వరూపానదేంద్ర సరస్వతీ స్వామీజీ, పీఠం ఉత్తరాధికారి శ్రీ స్వాత్మానదేంద్ర సరస్వతీ స్వామీజీవార్ల మంగళశాసనాలతో తేది 06.03. 2020 శుక్రవారం గోవింద ద్వాదశి పర్వదినం పురస్కరించుకొని ఉదయం 8:30 నుండి పీఠప్రాంగణంలో శ్రీ శారదా స్వరూప రాజశ్యామలా అమ్మవారికి పంచమృతాలతో అభిషేకాలు, విశేష పూజులు నిర్వహించబడును. పాల్గుణ మాసంలో శుక్లపక్షంలో వచ్చే ద్వాదశి తిథి గోవింద ద్వాదశి అవుతుంది. ఈ గోవింద ద్వాదశికి పది రకాలైన యోగాలు కలిగి ఉండాలి. కాని ఈ సంవత్సరం 9 యోగాలు కలిసి ఉండటం వలన గోవింద ద్వాదశి పీఠ ప్రాంగణంలో నిర్వహింపబడుతున్నది అని పూజ్యస్వామివారు తెలియజేసారు.

# గాంధీని అనుసరించడంలో దేశం తడబాటు

## గీతంలో లోక్‌సత్తా వ్యవస్థాపకుడు డాక్టర్ జయప్రకాశ్ నారాయణ



సాగర్‌నగర్ : స్వాతంత్ర్యం వచ్చి దశాబ్ధాలు గడుస్తున్నా గాంధీ మహాత్ముని అర్థం చేసుకోవడంలో, ఆయన మార్గాన్ని అనుసరించడంలో దేశం నేటికి తడబాటుకు గురుఅవుతూనే ఉందని లోక్‌సత్తా వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ జయప్రకాశ్ నారాయణ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ గాంధీయన్ స్టడీస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన గాంధీ నాడు-నేడు అనే అంశంపై ప్రసంగించారు. గాంధీ అంటే నేటి తరానికి చరఖా, ఖద్దరు, కళ్ళజోడు మాత్రమే గుర్తుకు వచ్చే విధంగా ఆహర్యానికి భారతీయులు ప్రాధాన్యత నిస్తే ప్రపంచ దేశాలు గాంధీ ఆలోచనల లోని లోతును అర్థం చేసుకుని అనుసరించడానికి ప్రయత్నస్తున్నాయని డాక్టర్ జయప్రకాశ్ నారాయణ పేర్కొన్నారు. దేశం కోసం గాంధీ మహాత్ముడు సర్వసంగ పరిత్యాగి లా వ్యక్తిగత అవసరాలను పక్కన పెట్టి ప్రజల కోసం పాటు పడ్డారని పేర్కొన్నారు. గాంధీ రాజకీయాలు ప్రజల బాగుకోసం, సమాజ ప్రగతి కోసం ఉపయోగపడాలని భావించేవారని అయితే నేడు రాజకీయాలకు నాయకులు వ్యక్తిగత నిర్వచనం ఇచ్చుకొని స్వప్రయోజనాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని డాక్టర్ జయప్రకాశ్ నారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో నేడు గాంధీ ఆలోచనలకు విరుద్ధంగా అధికారం ఒకే చోట కేంద్రీకృతం అయిందని ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు మంచిది కాదన్నారు.

ఎన్నికలలో ప్రపంచంలో ఎక్కడా లేనంతగా రాజకీయ పార్టీలు గెలవడానికి ఖర్చు పెడుతున్నాయని దానికి ప్రతి ఫలం ఆశించే క్రమంలో అవినీతికి పాల్పడుతున్నారని పేర్కొన్నారు. దేశంలో ప్రజల చేతికి అధికారం రానంత వరకు సమస్యలు తప్పవన్నారు. ఓటు హక్కును విజ్ఞతతో వినియోగించుకోవడంలో దేశంలో చదువు లేనివారికి, చదువుకున్నవారికి మద్య పెద్ద తేడా లేదని తెలిపారు. ఓటు విలువను తెలుసుకోనంత కాలం దాని వల్ల కలిగే నష్టాలను ప్రజలు భరించాల్సిందేనన్నారు. దేశంలో ప్రజలకు కొంత వరకు సబ్సిడీలు అవసరమేనని అయితే వాటి ద్వారా ప్రభుత్వాలు ప్రణాళికతో వ్యవహరించకపోతే ఆర్థిక సంక్షోభం తప్పదని హెచ్చరించారు.

గాంధీ సమాజాన్ని, వ్యక్తులను ఏకతాటిపై నిలిపే ప్రయత్నం చేశారని అయితే నేడు సమాజంతో సంబంధం లేకుండా వ్యక్తులు ఎదగాలని చూస్తున్నారని వాటి పర్యవసానం తీవ్రంగా ఉంటుందన్నారు.

గీతం ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.రామకృష్ణారావు మాట్లాడుతూ గాంధీ మార్గం నేటి సమస్యలకు పరిష్కారం చూపగలదని పేర్కొన్నారు.

గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ తదితరులు పాల్గొని డాక్టర్ జయ ప్రకాశ్ నారాయణను సన్మానించారు.

కార్యక్రమంలో గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ, గీతం ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపాల్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

# టీటీడీ ఆలయ నిర్మాణాన్ని పరిశీలించిన ఈఓ



మధురవాడ : విశాఖ ఋషికొండ సమీపంలో టీటీడీ నిర్మిస్తున్న వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని టీటీడీ ఈఓ అనిల్ కుమార్ సింఘాల్ బుధవారం పరిశీలించారు, విశాఖ ఋషికొండ సమీపంలో 10 ఎకరాల స్థలంలో నిర్మిస్తున్న ఆలయానికి 19 కోట్ల నిధులను కేటాయించామని అందులో ఇప్పటికే 17 కోట్లతో పనులు పూర్తి చేశామన్నారు.

ఏప్రిల్ నెలాఖరు నాటికి దేవస్థాన పనులన్ని పూర్తి చేయాలని ఆదేశించామన్నారు.

మే 14 న విగ్రహ ప్రతిస్థాపనకు ఆగమ పండితులు నిర్ణ యించారని ఈ సందర్భంగా తెలిపారు.

అలాగే తిరుమలలో స్వామివారికి చేస్తున్న అన్ని సేవలను విశాఖలో నిర్మిస్తున్న ఆలయంలో నిర్వహిస్తామన్నారు. ఈ పర్యటనలో డాలర్ శేషాద్రి, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సింహాచలం దేవస్థానం ట్రస్టు బోర్డు చైర్మన్‌గా సంచిత గజపతి రాజు ప్రమాణ స్వీకారం

- ఇది రాజకీయ కక్ష సాధింపు
- టీడీపీ అర్బన్ ఉపాధ్యక్షుడు పాశర్ల ప్రసాద్



సింహాచలం: శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి వారి సింహాచలం దేవస్థానం ఆలయానికి నూతన ట్రస్టు బోర్డు చైర్మన్ గా దివంగత మాజీ చైర్మన్ ఆనంద గజపతి రాజు కుమార్తె సంచయత గజపతి రాజు బుధవారం నాడు నిరాడంబరంగా అతికొద్దిమంది ఆత్మీయుల నడుమ దేవస్థానం ఈ ఓ ఎం వేంకటేశ్వర రావు ఆలయ అర్చకులు దేవస్థానం అధికారులు సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు . ఊహించని ఈ హఠాత్ పరిణామంతో రాజకీయంగా రచ్చ రేపింది. రాత్రికిరాత్రి జీవో ఇచ్చిన ప్రభుత్వం నియామకం వెనుక పెద్ద రాజకీయ వ్యవహారం నడుస్తున్నట్లు టీడీపీ అర్బన్ ఉపాధ్యక్షుడు పాశర్ల ప్రసాద్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన 1951 మద్రాస్ ఎండోమెంట్స్ ఆక్ట్ ప్రకారం స్వర్గీయ పీ వీ జీ రాజుని సింహాచలం దేవస్థానానికి ట్రస్టీగా గుర్తించగా 1994 వరకు ఆయన సేవలు అందించారు. ఆయన మరణానంతరం ఆయన కుమారుడు ఆనంద గజపతి రాజు చైర్మన్‌గా వ్యవహరించగా ఆయన మరణానతరం 2016నుండి అశోగజపతి రాజు చైర్మన్‌గా వ్యవహరిస్తూ వచ్చారు అని సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్‌గా అనువంశిక ధర్మకర్తగా ఉన్న పూసపాటి వంశీయులే కొనసాగడం సంప్రదాయంగా వస్తోందనీ అయితే ఇటీవల వైసీపీ ప్రభుత్వం ఆకస్మికంగా సింహాచలం ట్రస్టు బోర్డును నియమించారు. రెండు రోజుల క్రితం ఈ సభ్యులు ప్రమాణ స్వీకారం చేయాల్సి ఉన్నప్పటికీ కొన్ని కారణాల రీత్యా ప్రమాణ స్వీకారం వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. అయితే అనూహ్యంగా బుధవారం ఉదయం స్వర్గీయ ఆనంద గజపతిరాజు కుమార్తె సంచిత ట్రస్ట్ బోర్డు చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసారు. ఈ సమాచారం తెలుసుకున్న వారంతా ఇప్పుడు నిర్ఘాంతపోయారు. ఎందుకంటే అనువంశిక ధర్మకర్తగా ఉన్న అశోక్ గజపతిరాజును పక్కన బెట్టి, ఆయన సొదరుడు ఆనంద గజపతి కుమార్తెను ట్రస్ట్ బోర్డు చైర్ పర్సన్‌గా నియమించడం వెనుక ఎటువంటి రాజకీయం ఉందన్న అంశం చర్చకు దారి తీస్తోంది. వైసీపీ ప్రభుత్వం రావడంతో టీడీపీలో ఉన్న అశోక్‌కు, ఆయన కుమార్తె అదితికి చెక్ పెట్టేందుకు గాను ఎప్పుడో ఈ ప్రాంతానికి దూరమైన ఆనంద గజపతి వారసులను తెర మీదకు తెచ్చారనే చర్చ సర్వత్రా సాగుతోంది. ఆలయ అనువంశిక ధర్మకర్తగా అశోక్‌ను పక్కన పెట్టి, ట్రస్ట్ బోర్డు చైర్మన్‌గా సంచిత గజపతిని తెర మీదకు తీసుకురావడం ద్వారా ఆలయం పరంగా, రాజకీయంగా, గజపతిరాజుల కుటుంబం పరంగా భవిష్యత్తులో ఎటువంటి పరిణామాలు చోటు చేసుకుంటాయోనని అని రాత్రికి రాత్రి జీవో ఇచ్చి మాజీమంత్రి అశోక్ గజపతిరాజు స్థానంలో సంచిత గజపతి రాజుకి ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఇవ్వడం కచ్చితంగా రాజకీయ కక్షసాధింపు అని టీడీపీ నగర ఉపాధ్యక్షుడు, సింహాచలం మాజీ ట్రస్ట్ బోర్డు మెంబర్ పాశర్ల ప్రసాద్ ఆరోపించారు. ఆలయ అనువంశిక ధర్మకర్తను అవమానకరంగా పంపించాలనే దుర్బుద్ధితోనే ఇలా చేశారని అన్నారు. టీడీపీ నేతలు ఎక్కడా ఎటువంటి పదవులలో ఉండకూడదని జగన్ ప్రభుత్వం కక్ష సాధిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ నిర్ణయం మేరకు తమ తదుపరి కార్యాచరణ ఉంటుందన్నారు.

# ఎయిర్ పోర్ట్ పోలీసుల అదుపులో బుల్లితెర నటులు

## వ్యభిచార గృహంలో పట్టుబడ్డ వైనం





కంచరపాలెం : బుల్లితెర మీద అడల్ట్ జోక్స్ తో దూసుకుపోతున్న జబర్దస్త్ షో నటులు వ్యభిచార గృహంలో మహిళలతో టస్క్ ఫోర్స్ పోలీసులకు పట్టుబడ్డారు.. మాధవధార ప్రాం తంలో ఓ అపార్టెమెంట్‌లో వ్యభిచారం జరుగుతోంది అన్న పక్కా సమాచారం తో టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆ అపార్ట్ మెంట్‌పై దాడులు నిర్వహించారు.

ఈమేరకు నిర్వహించిన దాడుల్లో జబర్దస్త్ కామెడీ షో నటులు దొరబాబు, పరదేశి లతో పాటుగా ఇద్దరు నిర్వాహకులు, ఇద్దరు మధ్యవర్తులను ఒక యువతిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విటులు ఇద్దరు కూడా దొరబాబు, పరదేశిగా వీరిరువురూ జబర్దస్త్ కామెడీ షో నటులుగా మంచి గుర్తింపు పొందిన వారిగా గుర్తించారు. అయితే ఈ దాడి మంగళవారం రాత్రి జరిగింది.. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.. పక్కా సమాచారంతోనే పోలీసులు అక్కడికి వెళ్లారు.. గత కొంతకాలంగా మాధవ ధారలో ఉన్న ఆ అపార్ట్ మెంట్‌లో వ్యభిచారం జరుగు తుందన్న సమా చారం పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. కాగా విశాఖ నగరంలో గత కొద్ది కాలంగా వ్యభిచార దందాలు పెరిగిపో యాయి. టాస్క్ ఫోర్స్ పోలీసులు నిఘా పెట్టి ఎప్పటికప్పుడు ఎక్కడిక్కడ వ్యభిచార గృహాలపై దాడులు జరుపు తున్నారు.. కొందరు ఈ వ్యభిచార గృహాలు ఆఫీస్‌లో నిర్వహించగా, మరికొందరు అపార్ట్ మెంట్లను అడ్డాగా మార్చి ఈ దందాలను కొనసాగిస్తు న్నారు. కాగా ఇప్పుడు జరిగిన ఈ దాడులో జబర్దస్త్ నటులు దొరికిపోవడంతో ఈ కేసు సంచలనంగా మారింది.. దీంతో డిసిపి -2 ఉదయభాస్కర్ బుదవారం ఉదయం ఎయిర్ పోర్ట్ పోలీస్ స్టేషన్‌కు చేరుకొని నేరుగా విచారణ చేపట్టారు. నగరంలో గత కొద్దిరోజులుగా వ్యభిచార దందాలు పెరిగిపోయాయి. టాస్క్ ఫోర్స్ పోలీసులు నిఘా పెట్టి.. ఎప్పటికప్పుడు ఆట కట్టిస్తున్నారు. అయినా సరే అపార్ట్‌మెంట్లను అడ్డాగా చేసుకుని రెచ్చిపోతున్నారు. కానీ ఈసారి జబర్దస్త్ నటులు దొరికిపోవడం సంచలనంగా మారింది. వీరి వద్ద నుండి రూ. 18,750లు నగదుతో పాటుగా 7 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. కాగా వ్యభిచార గృహంలో పట్టుబడ్డ వారిని కోర్టుకు తరలించారు .

# కార్లు అద్దెకు తీసుకుని తాకట్టు!

## రూ. 7కోట్ల విలువ చేసే 50 కార్ల స్వాధీనం .. వివరాలు వెల్లడించిన సీపీ మీనా



విశాఖ క్రైం: విశాఖ నగరంతో పాటు విజయనగరంలోని పలు ప్రాంతాల్లో కార్లు అద్దెకి తీసుకుని తాకట్టు అమ్మి చేసే రెండు ముఠాలను పోలీసుల అదుపులో తీసుకొని సుమారు రూ 7 కోట్లు విలువ

చేసే 50 కార్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం ఉదయం పోలీస్ కమిషనరేట్ లోనే కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన విలేకరుల సమా వేశంలో పోలీస్ కమిషనర్ ఆర్కె మీనా వివరాలు వెల్లడించారు. ఆరిలోవ ప్రాంతానికి చెందిన అడప ప్రసాద్, ఎంవిపి కాలనీకి చెందిన పోతురాజు, షణ్ముఖి ప్రసాద్ రెండు ముఠాలుగా ఏర్పడి ట్రావెల్స్ ఏజెన్సీ, కారు యజమానులను తమ మాటలతో నమ్మించి వారి దగ్గర కార్లను నెలవారి అద్దెకు తీసుకొని రెండు మూడు నెలలు అద్దె చెల్లించి తర్వాత నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి కార్లను అనపర్తి, అనకాపల్లి ఇతర ప్రాంతాలకు చెందిన వడ్డీ వ్యాపారాలకు తాకట్టు పెట్టి మోసాలకు పాల్పడుతున్నట్టు పోలీసులకు ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో నగర పోలీసులు తో పాటు సిసి ఎస్ పోలీసులు వీరిపై నిఘా పెట్టి ఈ ముఠాల సభ్యులను అదుపులోకి తీసుకుని వారి నుండి రూ 7 కోట్ల రూపాయల విలువ చేసే 50 కార్లను స్వాధీనం చేసుకున్నారు.

మొదటి ముఠాలో అడప ప్రసాద్‌తో పాటు వేపగుంట చెందిన ఆర్ శ్రీనివాసరావు, ఎస్ ఎస్ కుమార్‌ను, రెండో ముఠాకు సంబంధించి ప్రసాద్ పాటు శ్రీకాకుళం చెందిన గోవిందు, ఆదర్శ్ నగర్‌కు చెందిన జీ నానాజీని అదుపులోకి తీసుకున్నారు.

ఈ రెండు ముఠాలను పట్టుకోవడంలో ప్రతిభ చూపిన పోలీసులకు సి పి మీనా అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సి పి తోపాటు క్రైమ్ డి సి పి సురేష్ బాబు , క్రైమ్ ఎ డి సి పి, సి సి ఎస్ ఏసిపి గోవిందరావు పాల్గొన్నారు.



అడప ప్రసాద్



ఆర్. శ్రీనివాసరావు



పి. షణ్ముఖి ప్రసాద్

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com